# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్ : సంపుటి : 01, సంచిక : 162, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) సోమవారం - 19 - ఆగష్టు - 2024




## ఫోన్ పేలో కరెంటు బిల్లులు కట్టేయండి..

త్వరలోనే అమెజాన్ పే, గూగుల్ పేలోనూ సేవలు!

2లో



## యథావిధిగా ఆరోగ్యశ్రీ సేవలు

నెట్ వర్క్ ఆసుపత్రుల చర్చలు సఫలం



## గ్రామ, వార్డు సచివాలయాలు, అంగన్వాడీల్లో ఆధార్ సేవలు

- ఈ నెల 20 నుంచి 24 వరకు ప్రత్యేక క్యాంపులు

2

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను నిలదీయండి స్పీకర్ అయ్యన్న



తిరుపతి :ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ,అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను మిగతా..2లో



2లో

## హిందుపురంలో తెలుగుదేశం జోరు

మునిసిపాలిటీ వైసీపీ చేజారు!

## మైండ్ గేమ్ భలే ... టీడీపీ దూకుడుకు జగన్ బ్రేక్..!!

2





విజయవాడ :మొన్నటి ఎన్నికల తరువాత ఏపీలో అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థలపై గురిపెట్టింది. ఒక్కొక్కటిగా తమ ఖాతాలో వేసుకునేందుకు సంస్థలను టార్గెట్ చేస్తున్నారు. మిత్రపక్షాలైన జనసేన,బీజేపీ నేతలు అందుకు ఫుల్ సపోర్ట్ ఇస్తున్నారు. దీంతో ఏపీ రాజకీయం ఆసక్తికరంగా మారుతోంది.ఇప్పటికే

కూటమి పార్టీలు రాజకీయం చేస్తున్నాయి. కూటమి పార్టీల్లో తెలుగుదేశం పార్టీకి గ్రౌండ్‌లెవల్లో బలమైన కేడర్ ఉంది.దీంతో ముందుగా టీడీపీ నేతలే స్థానిక

విశాఖ,తిరుపతి,ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్‌లపై గురిపెట్టిన కూటమి నేతలు తాజాగా జగన్ సొంతి జిల్లా కడపను టార్గెట్‌గా పెట్టుకున్నాయి.ఆ జిల్లాలో వైసీపీ బలం ఎక్కువగా కనిపిస్తోంది.అయితే అక్కడి సంస్థలను స్వాధీనం చేసుకోవాలని టీడీపీ తహతహలాడుతోంది.ఈ నేపథ్యంలో కడప జడ్పీ పీఠాన్ని టీడీపీ ఖాతాలో వేయడానికి మంత్రాంగం ప్రారంభించారు.దీనిపై మిగతా..2లో

## ఏపీకి గుడ్ న్యూస్ ఏకంగా 7 ఎయిర్‌పోర్టులు!..

తుని, అన్నవరంలో కూడా ఎయిర్‌పోర్టులు

కేంద్ర మంత్రి కీలక ప్రకటన



ఏపీకి కేంద్రం గుడ్ న్యూస్ వినిపించింది. రాష్ట్రంలో అదనంగా మరిన్ని ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. సీఎం చంద్రబాబుతో భేటీ తర్వాత కీలక వివరాలు వెల్లడించారు. ఏపీలోని ఎయిర్ పోర్టుల సంఖ్యను ఏడు నుంచి 14కు పెంచాలనేదే తమ ఉద్దేశమన్న రామ్మోహన్ నాయుడు.. ఇందుకోసం చంద్రబాబు మరికొన్ని ప్రాంతాల్లో ఎయిర్ పోర్టుల కోసం సూచనలు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం భూమిని గుర్తించి ఇస్తే నిర్మాణానికి సహకారం అందిస్తామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. మిగతా..2లో



## ఉద్యోగుల బదిలీలకు ఏపీ సర్కార్ గ్రీన్ సిగ్నల్, మార్గదర్శకాలు జారీ

అమరావతి : ఏపీ ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తంగా 15 శాఖల్లో బదిలీలకు అనుమతి ఇచ్చింది. ఆగస్టు 19 నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీలపై నిషేధం ఎత్తివేసింది. పురపాలక, గ్రామ, వార్డు సచివాలయాలు, రెవెన్యూ, పంచాయితీ రాజ్, గనులు సహా పలు శాఖల్లో బదిలీ చేపట్టనున్నారు. ఏపీ ప్రభుత్వం ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఉద్యోగుల బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలు జారీ చేసింది. మొత్తం 15 శాఖల్లో బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆగస్టు 19 నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీలపై నిషేధాన్ని తాత్కాలికంగా నిలివేస్తూ ఆదేశాలు ఇచ్చింది. పురపాలక, గ్రామ, వార్డు సచివాలయాలు, రెవెన్యూ, పంచాయితీ రాజ్, గనులు, పౌర సరఫరాలు, అన్ని ప్రభుత్వ శాఖల్లోని ఇంజినీరింగ్ ఉద్యోగులు, అటవీ, రవాణా, దేవాదాయ, మిగతా..2లో

# పోలవరం డిజైన్ మార్చి కట్టాల్సిందే..

- విదేశీ నిపుణుల షాకింగ్ రిపోర్ట్
- ప్రధానమంత్రి మోదీతో చంద్రబాబు భేటీ..
- 8 జిల్లాలకు ఆర్థికసాయం కింద నిధులు విడుదల చేయాండి
- రాజ్యసభలో మెజార్టీ సాధించనున్న ఎన్డీఏ



ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నివాసంలో నరేంద్ర మోదీని కలిసిన చంద్రబాబు.. పలు అంశాలపై ఆయనతో చర్చించారు. పోలవరం జాతీయ ప్రాజెక్టుకు సహకారం, రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రకటించిన రూ.15 వేలకోట్లు ఆర్థిక సాయం, వెనుకబడిన జిల్లాలకు ప్యాకేజీ సహా పలు విషయాలపై ఆయనతో చర్చించారు. అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన చంద్రబాబు.. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చించారు.

న్యూఢిల్లీ :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలతోపాటుగా ప్రధాని మోదీని కలిశారు చంద్రబాబు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధానమంత్రితో చర్చించారు. ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే పూర్తి ఖర్చును భరిస్తామని కేంద్రం గతంలో హామీ ఇచ్చింది. అలాగే ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ ఇదే విషయాన్ని పునరుద్ఘాటించింది. కేంద్రం హామీ ఇచ్చిన నేపథ్యంలో.. పోలవరం నిధుల మంజూరుపై ప్రధానితో చంద్రబాబు మాట్లాడినట్లు తెలుస్తోంది.ఇక ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్రం సహకారంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు తెలిసింది. అమరావతికి కేంద్రం బడ్జెట్‌లో రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం చేయనున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో అమరావతికి ప్రకటించిన నిధుల విడుదలపైనా చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోదీ దగ్గర వాకబు చేసినట్లు సమాచారం. వీటితో పాటుగా వెనకబడిన జిల్లాల జాబితాలో ఉన్న 8 జిల్లాలకు ఆర్థికసాయం కింద నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రిని కోరినట్లు తెలిసింది. సుమారు గంటపాటు జరిగిన భేటీలో ఇంకా పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు సమాచారం. అలాగే కొత్త రుణాలపైనా చంద్రబాబు ప్రధాని వద్ద ప్రస్తావించినట్లు తెలిసింది. వైఎస్ జగన్ హయాంలో చేసిన రుణాలను రీ షెడ్యూల్ చేయాలని

## కొత్త వివాదంలో చిక్కుకున్న బజరంగ్ పూనియా, నెటిజన్లు ఫైర్..



న్యూఢిల్లీ : పారిస్ ఒలింపిక్స్ గేమ్స్ 2024లో రెజ్లర్ వినేశ్ ఫొగాట్ అనర్హత వేటుకు గురైన విషయం తెలిసిందే. శనివారం ఆమె నేరుగా రాజధాని ఢిల్లీ ఎయిర్‌ఫోర్ట్‌కి తిరిగివచ్చారు.ఈ ఒలింపిక్స్ ఈవెంట్ నుంచి ఆమె డిస్‌క్వాలిఫై అయ్యాక, సిల్వర్ మెడల్ కోసం కోర్ట్ ఆఫ్ అర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ కాస్‌లో అప్పీల్ చేసుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో చేసేదేమిలేక నేరుగా ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. ఆమెకు ఘనస్వాగతం పలికేందుకు రేజ్లర్లు సాక్షి మాలిక్, బజరంగ్ పూనియాతో పాటు ఇండియన్ స్పోర్ట్స్ అభిమానులు అంతా భారీగా ఎయిర్‌పోర్టుకు వచ్చి ఆమెను కారులో ఎక్కించుకొని తీసుకెళ్లారు తోటి క్రీడాకారులు.అయితే అక్కడి వరకు బాగానే ఉంది. కానీ.. కారుపైకి ఎక్కిన రెజ్లర్ బజరంగ్ పూనియా వివాదంలో చిక్కుకున్నాడు. ఎందుకంటే ఆ కారుపై భారత జాతీయ జెండాతో మిగతా..2లో

## ఎయిర్‌పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో

- ఫ్యూచర్ సిటీలో స్పోర్ట్స్ యూనివర్సిటీ: సీఎం రేవంత్‌రెడ్డి
- భావి ఒలింపిక్స్ క్రీడాకారులకు శిక్షణ.. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం



హైదరాబాద్: ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీ (నాలుగో నగరం)లో ‘యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ’ పేరిట సమీకృత క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో క్రీడల వాతావరణం పెంపొందించేందుకు ఈ యూనివర్సిటీ దోహద పడుతుంది. ఇందులో భాగంగా సుమారు డజనుకు పైగా క్రీడలకు సంబంధించిన ఆధునిక మౌలిక వసతులతో పాటు స్పోర్ట్స్ అకాడమీలను నెలకొల్పు తారు. క్రీడా విజ్ఞాన శాస్త్రం, క్రీడల వైద్యానికి సంబంధించిన కేంద్రాలు కూడా ఇందులో ఉంటాయి. ఈ యూనివర్సిటీని వెంటనే ఏర్పాటు చేసేందుకు వీలుగా ప్రస్తుతం హకీంపేటలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్, గచ్చిబౌలిలోని క్రీడా ప్రాంగణాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఇటీవల దక్షిణ కొరియా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సియోల్‌లోని కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని సందర్శించిన విషయం తెలిసిందే. ప్రపంచ క్రీడా రంగంలో ఇది అగ్రస్థానంలో ఉంది. 1976లో ఏర్పాటైన ఈ వర్సిటీలో అథ్లెటిక్స్‌కు సంబంధించిన అనేక కోర్సులు అందిస్తున్నారు. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో దక్షిణ కొరియా సాధించిన 32 పతకాల్లో 16 పతకాలు మిగతా..2లో

## ఫోన్ పేలో కరెంటు బిల్లులు కట్టేయండి..

న్యూఢిల్లీ : కరెంటు బిల్లులను మనం ఇంతకుముందు యూపీఐ యాప్‌ల నుంచి పే చేసేవాళ్లం. అయితే ఆయా యాప్‌లు భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ (బీబీపీఎస్)తో అనుసంధానం కాకపోవడంతో.. వాటి నుంచి అన్ని రకాల బిల్ పేమెంట్స్‌ను ఆపేశారు. అందువల్లే గత కొన్ని నెలలుగా మనం యూపీఐ యాప్స్ నుంచి కరెంటు బిల్లులను, ఇతరత్రా యుటిలిటీ బిల్లులను పే చేయలేకపోతున్నాం. త్వరలోనే ఆ సమస్యలు తీరబోతున్నాయి. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం..అన్ని యూపీఐ యాప్స్ తమను తాము భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ (బీబీపీఎస్)తో అనుసంధానం చేసుకోవాలని ఆర్బీఐ మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో జులై 1 నుంచి ఆయా యూపీఐ సంస్థలు వాటి ప్లాట్‌ఫామ్‌ల నుంచి విద్యుత్ బిల్లుల చెల్లింపులను ఆపేశాయి. దీంతో ప్రజలు విద్యుత్ బిల్లులను ఆయా విద్యుత్ సంస్థల అధికారిక వెబ్‌సైట్లు, యాప్‌ల నుంచి చెల్లిస్తున్నారు. ఈ తరుణంలో ఊరటనిచ్చే ఒక వార్త బయటికి వచ్చింది. అదేమిటంటే.. ఫోన్ పేలో కరెంటు బిల్లుల పేమెంట్ సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి. మన తెలుగు రాష్ట్రాలలోని దాదాపు చాలావరకు విద్యుత్ పంపిణీ సంస్థల కరెంటు బిల్లుల చెల్లింపులను ఫోన్ పే ప్రాసెస్ చేస్తోంది. ఎందుకంటే బీబీపీఎస్‌తో ఫోన్ పే అనుసంధానం ప్రక్రియ పూర్తయిపోయింది. దీనిబాటలోనే గూగుల్ పే, అమెజాన్ పే కూడా ఉన్నట్లు తెలుస్తోంది. త్వరలోనే అవి కూడా తమ కస్టమర్లకు విద్యుత్ బిల్లులు చెల్లించే సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చే దిశగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.అంటే ఇక మనం ఎలాంటి టెన్షన్ లేకుండానే యూపీఐ యాప్స్ నుంచి ఈజీగా కరెంటు బిల్లులు, డీటీహెచ్ వంటి ఇతరత్రా యుటిలిటీ బిల్లులను కట్టేయొచ్చన్న మాట.

పార్లమెంటులో మరోసారి భద్రతా వైఫల్యం.. ఈసారి ఏమైందంటే.. ?

నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అనేది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలో పనిచేసే సంస్థ. ఎన్‌పీసీఐ ఆధ్వర్యంలోనే భారత్ బిల్ పేమెంట్ సిస్టం నడుస్తుంటుంది. ప్రస్తుతం బీబీపీఎస్ సంస్థ సీఈవోగా నూపూర్ చతుర్వేది ఉన్నారు. తాము గూగుల్ పే, అమెజాన్ పేతో కూడా చర్చలు జరుపుతున్నామని, త్వరలోనే అవి కూడా బీబీపీఎస్ ప్లాట్‌ఫామ్‌లో చేరుతాయని ఆయన వెల్లడించారు.

## యథావిధిగా ఆరోగ్యశ్రీ సేవలు

అమరావతి : ఏపీలోని నెట్ వర్క్ ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు(ఆరోగ్య శ్రీ సేవలు) యథావిధిగా కొనసాగుతాయని ఆసుపత్రుల సంఘం ప్రకటించింది. ప్రభుత్వంతో నెట్ వర్క్ ఆసుపత్రుల సంఘం జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. తమ సమస్యపై మంత్రి సానుకూలంగా స్పందించారని నెట్ వర్క్ ఆసుపత్రుల సంఘం తెలిపింది.ఏపీలోని నెట్ వర్క్ ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు(ఆరోగ్య శ్రీ సేవలు) యథావిధిగా కొనసాగుతాయని ఆసుపత్రుల సంఘం ప్రకటించింది. ప్రభుత్వంతో నెట్ వర్క్ ఆసుపత్రుల సంఘం జరిపిన చర్చలు సఫలం అయ్యాయి. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌తో ఏపీ నెట్‌వర్క్ ఆస్పత్రుల సంఘం నేతలు శనివారం చర్చలు జరిపారు. తమ సమస్యపై మంత్రి సానుకూలంగా స్పందించారని నెట్ వర్క్ ఆసుపత్రుల సంఘం అధ్యక్షుడు విజయ్ కుమార్ తెలిపారు. సోమవారం పెండింగ్ బకాయిలు రూ.500 కోట్లు విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చారని నెట్ వర్క్ ఆసుపత్రుల సంఘం తెలిపింది. వచ్చే నెలాఖరు నాటికి మరో రూ.250 కోట్లు విడుదల చేయాలని మంత్రిని కోరామని చెప్పింది. నెట్‌వర్క్ ఆస్పత్రుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు.కోల్ కతా ఘటన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆసుపత్రుల్లో సురక్షిత పనివాతావరణం ఉండేలా చర్యలు చేపట్టింది. వైద్యారోగ్య శాఖ, హోంశాఖ కలిసి పనిచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వైద్యులు, సిబ్బంది భద్రతపై మంత్రులు అనిత , సత్యకుమార్ చర్చలు జరిపారు. సుపత్రుల ఔట్ పోస్టుల వద్ద పోలీస్ భద్రత పెంచాలని మంత్రి సత్యకుమార్ హోంమంత్రిని కోరారు. ఆసుపత్రుల్లో భద్రత పర్యవేక్షకు సీసీ కెమెరాల ఏర్పాటుకు హోంమంత్రి అనిత హామీ ఇచ్చారు.

## గ్రామ, వార్డు సచివాలయాలు, అంగన్వాడీల్లో ఆధార్ సేవలు

అమరావతి : కొత్త ఆధార్ కార్డులు, ఆధార్ అప్ డేట్ పై ఏపీ ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ నెల 20 నుంచి 24 వరకు ఐదురోజుల పాటు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాలు, స్కూళ్లు, కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నారు. ఈ క్యాంపుల్లో కొత్త ఆధార్ కార్డులకు నమోదు చేయడంతో పాటు ఐదేళ్లు దాటిన చిన్నారులకు బయోమెట్రిక్ అప్డేట్ చేయనున్నారు. అలాగే పదేళ్లుగా ఆధార్ కార్డులు అప్డేట్ చేసుకోని వారికి కూడా అప్డేట్ చేయనున్నారు. బయోమెట్రిక్ అప్డేట్‌తో పాటు పేరు, అడ్రస్, మొబైల్ నంబర్ లో మార్పులు చేయనున్నారు.కేంద్ర ప్రభుత్వం, ఆధార్ జారీ సంస్థ ఉడాయ్ నిబంధనల ప్రకారం... కనీసం పదేళ్లకు ఓసారి ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవాలి. గుర్తింపు కార్డు లేదా చిరునామా గుర్తింపు తెలిపే పత్రాలు అందించి ఆధార్ వివరాలు అప్డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా చేస్తే ప్రజల సమాచారం ఉడాయ్ వద్ద అప్డేట్ అవుతాయి. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకునే ఆధార్ కార్డుల నమోదు, అప్డేట్ కోసం ప్రభుత్వం స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తుంది. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు.ఇటీవల పుట్టిన వారికి కొత్త ఆధార్ కార్డులు జారీ, గతంలో ఆధార్ కార్డులు తీసుకుని నిబంధనల మేరకు అప్డేట్ చేసుకోవాల్సిన వారు 1.83 కోట్ల మంది ఉన్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. వారి కోసం ఆగస్టు 20 నుంచి 24వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ప్రభుత్వం ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించనుంది. ఆధార్ జారీ చేసే యూఐడీఏఐ సంస్థ నిబంధనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా ప్రతినెలా గ్రామ, వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తుంది. ఆగస్టులో ఆధార్ ప్రత్యేక క్యాంపుల నిర్వహణపై గ్రామ, వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామ, వార్డు సచివాలయాలతో పాటు కాలేజీలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపుల నిర్వహించనున్నారు.ఏపీలో ఇంకా 1.83 కోట్ల మంది తమ వివరాలను అప్డేట్ చేసుకోవాల్సి ఉందని ఉడాయ్ తెలిపింది. చిన్న వయసులో ఆధార్ కార్డు పొందిన వారు, బయోమెట్రిక్ తో ఫొటో అప్డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. 18 ఏళ్ల వయసు దాటిన వారి తమ వేలిముద్రలు తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాల్సి ఉందని ఉడాయ్ స్పష్టం చేసింది. బయోమెట్రిక్ అప్డేట్ చేయించుకోవాల్సిన వారు 48,63,137 మంది ఉన్నారని తెలిపింది. గతంలో ఆధార్ పొందిన పదేళ్లలో ఒకసారైనా ఆధార్ లోని అడ్రస్‌తో పాటు ఫొటో తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ కేటగిరిలో 1,35,07,583 మంది అప్‌డేట్ చేసుకోవాల్సి ఉందని సంబంధిత అధికారులు తెలిపారు.

## హిందుపురంలోతెలుగుదేశం జోరు

### మునిసిపాలిటీ వైసీపీ చేజారు!

హిందూపురం :అధికారం కోల్పోయిన తరువాత ఎక్కడికక్కడ వైసీపీ ఉనికి మాత్రంగా మిగులుతోంది. పార్టీ ఓటమి తరువాత ఒక్కరొక్కరుగా పలువురు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, నేతలు, ద్వితీయ శ్రేణి నాయకులు వైసీపీకి గుడ్ బై చెప్పేశారు. ఇంకొంత మంది జగన్ కు ఓ దండం, ఆయన పార్టీకి ఇంకో దండం అని చెప్పి రాజకీయాలకే దూరం అయ్యారు.అలాగే ఇప్పటికే ఒంగోలు కార్పొరేషన్ ను కోల్పోయిన వైసీపీ రాష్ట్రంలోని మిగిలిన కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు,పంచాయతీలలో కూడా గట్టి ఎదురు దెబ్బ తినడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే కుప్పంలో బలం కోల్పోయిన జగన్ పార్టీ, మాచర్లలో కూడా మటాష్ అయిపోయింది. తాజాగా అహిందుపురంలోనూ పట్టు కోల్పోయింది. బాలకృష్ణ సొంత నియోజకవర్గం అయిన హిందూపురంలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. వైసీపీకి చెందిన హిందూపురం మున్సిపల్ ఛైర్ పర్సన్ ఇంద్రజతో పాటు ఎనిమిది మంది కౌన్సిలర్లు వైసీపీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. బాలకృష్ణ సమక్షంలో వీరంతా తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. హిందూపురం మున్సిపాలిటీలో మొత్తం 38 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో 30 మంది వైసీపీ, ఆరుగురు టీడీపీ, బీజేపీ, ఎంఐఎం తరపున ఒక్కొక్కరు గెలుపొందారు. వీరిలో అసెంబ్లీ ఎన్నికలకు ముందుగానే ఇద్దరు వైసీపీ, ఒక ఎంఐఎం కౌన్సిలర్లు తెలుగుదేశం గూటికి చేరారు. ఇప్పుడు మరో 9 మంది చేరడంతో హిందూపురం మునిసిపాలిటీలో తెలుగుదేశం బలం 19కి చేరింది. మరో కౌన్సిలర్ కూడా వైసీపీ గోడ దూకేస్తే హిందూపురం మునిసిపాలిటీ తెలుగుశం వశం అవుతుంది. అలా గోడ దూకి తెలుగుదేశం గూటికి చేరడానికి ఇంకా పలువురు కౌన్సిలర్లు సిద్ధంగా ఉన్నారు. బాలకృష్ణ పచ్చ జెండా ఊపిన మరు క్షణం వారంతా తెలుగుదేశంలో చేరడం ఖాయమని పరిశీలకులు అంటున్నారు. ఇక ప్రస్తుతం ఉన్న బలాబలాలను చూసినా ఎంపీ, ఎమ్మెల్యేల ఓట్లు కూడా కలుపుకుంటే హిందుపురంలో తెలుగుదేశం పార్టీ బలం ఇప్పటికే 21కి చేరింది. దీంతో హిందుపురం మునిసిపాలిటీలో తెలుగుదేశం జెండా ఎగరడం లాంఛనమే అని చెప్పొచ్చు.

## కొత్త వివాదంలో చిక్కుకున్న బజరంగ్ పూనియా, నెటిజన్లు ఫైర్..

మొదటి పేజి తరువాయి



అలంకరించబడింది. దీంతో తనకు తెలియకుండానే కొత్త చిక్కుల్లో చిక్కుకున్నాడు. అక్కడికి వచ్చిన వారిని కంట్రోల్ చేయడానికి కారు ముందుభాగం పైకి ఎక్కి కంట్రోల్ చేస్తూనే.. మరోవైపు మీడియా లోగో మైకులను తీసుకుని వినేశ్ ఫోగట్ ముందు పెట్టాడు. ఈ సీన్ అంతా ఓ వీడియోలో క్లారిటీగా కనిపిస్తుంది. అంతేకాదు ఈ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది.దీంతో ఈ వీడియోని చూసిన నెటిజన్లు గరం గరం అవుతున్నారు. మరికొందరు అయితే షాకింగ్ కామెంట్స్ చేస్తున్నారు. జాతీయ జెండాపై ఉన్న గుర్తులున్న పోస్టర్‌పై నిల్చోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు నెటిజన్లు. మరికొందరు అయితే అతను కావాలని అలా ఏం చేసి ఉండడంటూ సపోర్ట్ చేస్తున్నారు. అక్కడున్న జనాలను కంట్రోల్ చేసే క్రమంలో అలా జరిగి ఉండవచ్చని.. ఆ మాత్రం దానికే ప్రతీదాన్ని బూతద్దంలో పెట్టి చూడటం కరెక్ట్ కాదంటూ రకరకాల కామెంట్లు చేస్తున్నారు.

# పోలవరం డిజైన్ మార్చి కట్టాల్సిందే..

మొదటి పేజి తరువాయి

వైఎస్ జగన్ హయాంలో చేసిన రుణాలను రీ షెడ్యూల్ చేయాలని ప్రధానిని కోరినట్లు సమాచారం.మరోవైపు ప్రధానమంత్రితో భేటీ ముగిసిన తర్వాత.. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. వివిధ అంశాలపై ఆర్థిక మంత్రితో చర్చించారు. కేంద్రం నుంచి ఏపీకి రావాల్సిన సాయం గురించి ఇరువురూ చర్చించినట్లు తెలిసింది. విభజన హామీలు, ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు, రాజధానికి సహకారం వంటి అంశాలపైనా చర్చించారు. అంతకుముందు కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు గురించి ఆయనతో చర్చించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో కూడా చంద్రబాబు భేటీ కానున్నారు. రాష్ట్ర అంశాలతో పాటుగా పలు రాజకీయ విషయాలపైనా ఇరువురు నేతలు చర్చించే అవకాశాలు ఉన్నాయి.మరో వైపు జాతీయ రాజకీయాలపైనా చర్చించినట్లుగా తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల రాజకీయంలో ఇటీవల కీలక



మార్పులు వస్తున్నాయి. కొన్ని పార్టీల విలీనం.. మరికొన్ని పార్టీల పొత్తుల వ్యవహారాలు హాట్ టాపిక్ అవుతున్నాయి. అలాగే రాజ్యసభలో ఉపఎన్నికల తర్వాత ఎన్డీఏ మెజార్టీ సాధించనుంది. ఆ క్రమంలో ఎన్డీఏ అనుసరించాల్సిన వ్యూహంపైనా ప్రధాని మోదీతో చంద్రబాబు చర్చించినట్లుగా తెలుస్తోంది.

# ఏపీకి గుడ్ న్యూస్ ఏకంగా 7 ఎయిర్‌పోర్టులు!..



న్యూఢిల్లీ : ఏపీలో మరిన్ని కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కానున్నాయి. ఈ విషయమై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. భేటీ వివరాలను వెల్లడించారు. ఏపీలోని విమానాశ్రయాల్లో టెర్మినల్ సామర్థ్యం పెంపు పనులు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి వివరించారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం, విజయవాడ, కడప విమానాశ్రయాల్లో టెర్మినల్ పనులు జరుగుతున్నాయన్న రామ్మోహన్ నాయుడు.. పనులను త్వరగా పూర్తిచేయాలని సీఎం చంద్రబాబు సూచించినట్లు చెప్పారు. ఇదే సమయంలో ఏపీలో కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మాణంపై కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు.ఏపీలో అదనంగా మరిన్ని కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయాల్సి ఉందన్న రామ్మోహన్ నాయుడు.. ఎయిర్ పోర్టుల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం భూమిని గుర్తిస్తే తమ శాఖ తరపున సహకారం అందిస్తామన్నారు. శ్రీకాకుళం, కుప్పం, దగదర్తి, నాగార్జునసాగర్‌లలో ఎయిర్‌పోర్టులు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. అయితే సీఎం చంద్రబాబు నాయుడు మరిన్ని ప్రాంతాల్లో ఎయిర్ పోర్టులు నిర్మించాలని సూచించినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. శ్రీకాకుళం, కుప్పం, నాగార్జునసాగర్, దగదర్తితో పాటుగా.. తుని, అన్నవరంలో కూడా ఎయిర్‌పోర్టులు నిర్మించే ఆలోచన చేయాలని చంద్రబాబు సూచించినట్లు చెప్పారు. అలాగే తాడేపల్లిగూడెంలో ఉన్న పాత ఎయిర్‌స్ట్రిప్ అభివృద్ధి చేసే అవకాశాన్ని పరిశీలించాలని చెప్పినట్లు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఒంగోలులోనూ ఎయిర్ పోర్టు ఏర్పాటుకు ఉన్న అవకాశాన్ని పరిశీలించాలని చెప్పినట్లు తెలిపారు.సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ప్రైవేట్ అధీనంలో ఉన్న ఎయిర్ పోర్టును కూడా పబ్లిక్ ఎయిర్‌పోర్టుగా చేసే విషయమై ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. అక్కడి ఆర్గనైజేషన్, రాష్ట్ర ప్రభుత్వం కలిసి కూర్చుని ఈ విషయమై చర్చిస్తే.. రెగ్యులర్‌గా విమాన సర్వీసులు నడిపే అవకాశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. మొత్తంగా ఏపీలో ఉన్న ఏడు ఎయిర్‌పోర్టులను 14 విమానాశ్రయాలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. సీఎం చంద్రబాబు సూచించిన ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న స్థలం, విమానాశ్రయాల ఏర్పాటుకు ఉన్న అవకాశాల గురించి అధ్యయనం చేస్తామన్న ఆయన.. అన్నీ కుదిరిన చోట త్వరగా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈస్ట్ కోస్టుకు లాజిస్టిక్ హబ్‌గా ఏపీని తయారు చేయాలనేదే చంద్రబాబు ఆలోచనగా చెప్పిన రామ్మోహన్ నాయుడు.. అందుకే ఇన్ని ఎయిర్ పోర్టుల గురించి ఆలోచిస్తున్నట్లు చెప్పారు.

## మైండ్ గేమ్ భలే ... టీడీపీ దూకుడుకు జగన్ బ్రేక్..!!

మొదటి పేజి తరువాయి



సమాచారం అందడంతో అలెర్ట్ అయిన జగన్ వెంటనే కీలక నేతలకు కబురు పంపారు.వెంటనే తాడేపల్లికి రావాలని గట్టిగా ఆదేశాలిచ్చారు.నిన్ననే విశాఖ ఎమ్మెల్సీ స్థానాన్ని వైసీపీ కైవసం చేసుకుంది.అక్కడ కూటమి పార్టీలు చివరి వరకు వ్యూహాలు అమలు చేసినా ఫలితం లేకుండా పోయింది. వైసీపీ ముందుగానే అప్రమత్తం కావడంతో ఓటర్లను కాపాడుకోగలిగింది.సంఖ్యా బలం లేని టీడీపీ చివరి నిమిషంలో వెనక్కి తగ్గింది.అయితే ఇప్పుడు జగన్ సొంత జిల్లా కడప పైన గురి పెట్టారు కూటమి నేతలు.కడప జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఉన్న ఆకేపాటి అమర్నాథ రెడ్డి మేలో జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో, ఆయన జిల్లా పరిషత్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయగా కడప జడ్పీ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి టీడీపీ పావులు కదుపుతోంది. కడప జిల్లా పరిషత్‌లో 50 మంది జెడ్పీటీసీలు ఉన్నారు. అందులో ప్రస్తుతం రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తరువాత అయిదుగు జెడ్పీటీసీలు టీడీపీలో చేరగా మరో జెడ్పీటీసీ బీజేపీకి దగ్గరయ్యారు. మిగిలిన జెడ్పీటీసీలతోనూ జిల్లాకు చెందిన టీడీపీ, బీజేపీ నేతలు చర్చలు జరుపుతున్నారు. జగన్ ను తన సొంత జిల్లాలోనే దెబ్బ తీయానేలనేది ఈ రెండు పార్టీలకు చెందిన ముఖ్య నేతలు లక్ష్యంగా పెట్టుకున్నారు.జిల్లాలోని రాజకీయ పరిణామాలపై పలువురు నేతలు వైసీపీ అధినేత జగన్‌కు వివరించారు. దీంతో ఎవంటనే అప్రమత్తమయ్యారాయన. జిల్లాలోని పార్టీకి చెందిన జెడ్పీటీసీలు అందరూ ఈ నెల 21న తాడేపల్లికి రావాల్సిందిగా పిలుపునిచ్చారు. అలాగే వారిని తీసుకొచ్చే బాధ్యత పార్టీ ముఖ్య నేతలకు అప్పగించారు. వారితో జగన్ నేరుగా సమావేశం కానున్నారు. వారికి భవిష్యత్ పైన భరోసా ఇస్తూ పార్టీ వీడకుండా మార్గదర్శకం చేయనున్నారు. ఇప్పటికే కొందరు టీడీపీతో టచ్ లో ఉన్నారనే ప్రచారంతో వారితో జగన్ వ్యక్తిగతంగానూ మాట్లాడారు. దీంతో చాలామంది జడ్పీటీసీలు అధినేత మాటకు కట్టుబడి ఉంటామని చెప్పినట్లు సమాచారం. జడ్పీ పీఠం వైసీపీ చేజారకుండా చూసుకోవాలని కీలక నేతలకు జగన్ సూచించారు.సరైన సమయంలో జగన్ అప్రమత్తం కావడంతో కూటమి ప్రయత్నాలపై నీళ్ళు చల్లినట్లయింది. ప్రస్తుతం కడప జిల్లాలో ఇది హాట్ టాపిక్‌గా మారింది.

## ఉద్యోగుల బదిలీలకు ఏపీ సర్కార్ గ్రీన్ సిగ్నల్, మార్గదర్శకాలు జారీ

మొదటి పేజి తరువాయి



పరిశ్రమలు, వాణిజ్య పన్నులు, విద్యుత్, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖలోని ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే ఉపాధ్యాయులు, వైద్యారోగ్య సిబ్బంది బదిలీలకు దూరంగా ఉన్నారు. 12 శాఖల్లో మాత్రమే బదిలీలకు అనుమతించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ నెలాఖరు లోగా ట్రాన్స్ ఫర్ల ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్సైజ్ శాఖలో బదిలీలకు సెప్టెంబర్ 5 నుంచి 15వ తేదీ వరకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఏపీ ఉద్యోగుల సాధారణ బదిలీల షెడ్యూల్, మార్గదర్శకాలు జారీ చేసింది ప్రభుత్వం.పాత 13 జిల్లాల ప్రాతిపదికన బదిలీలు జరుగుతాయి.జులై 31 నాటికి ఒకే స్టేషన్ (గ్రామం / పట్టణం / నగరం) లో గరిష్టంగా ఐదేళ్లు విధులు నిర్వహిస్తే తప్పనిసరి బదిలీ, మిగతా వారు జీరో సర్వీస్ పై రిక్వెస్ట్ బదిలీకి అర్హులుద్యోగ సంఘాల నేతలకు బదిలీ ఒకే స్థానంలో తొమ్మిదేళ్ల వరకు మినహాయింపు, 19.08.2024 నుంచి 31.08.2024 వరకు బదిలీలపై నిషేధం ఎత్తివేత,01.09.2024 నుంచి మరలా బదిలీలపై నిషేధం,గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు కూడా బదిలీల్లో అవకాశం.1.ఒకే స్టేషన్ లో(గ్రామం, పట్టణం, నగరం)జులై 31, 2024 నాటికి 5 ఏళ్ల వ్యవధిని పూర్తి చేసిన ఉద్యోగులు బదిలీలకు అర్హులు.2. ఒక స్టేషన్‌లో 5 సంవత్సరాల పాటు విధులు పూర్తి చేసిన ఉద్యోగులు కాకుండా ఇతర ఉద్యోగులు పరిపాలనా అవసరాలపై లేదా వ్యక్తిగత అభ్యర్థనపై బదిలీకి అర్హులు.3. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం సాధారణ ఎన్నికలు సమయంలో జరిగిన బదిలీలను సాధారణ బదిలీలుగా పరిగణించరు. విజువల్ ఛాలెంజ్డ్ ఉద్యోగులు, మానసిక వికలాంగులైన పిల్లలున్న వారు వైద్య సదుపాయాల కోసం బదిలీలకు అర్హులు,గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన ఉద్యోగులు, 40% లేదా అంతకంటే ఎక్కువ వైకల్యాలున్న ఉద్యోగులు, వికలాంగుల నిబంధనల ప్రకారం ధృవీకరణ పొందిన వారు, వైద్య కారణాలపై బదిలీ కోరుకునే ఉద్యోగులు, తనకు లేదా జీవిత భాగస్వామి లేదా తనపై ఆధారపడిన పిల్లలు దీర్ఘకాలిక వ్యాధులు క్యాన్సర్, ఓపెన్ హార్ట్ ఆపరేషన్స్, న్యూరో సర్జరీ, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ తో బాధపడుతుంటే...వైద్య సౌకర్యాలున్న ప్రాంతాలకు బదిలీలకు అర్హులు కారుణ్య నియామకంపై నియమితులైన వితంతువులు,5. దృష్టిలోపం ఉన్న ఉద్యోగులకు బదిలీల నుంచి మినహాయింపు ఉంది. అయితే వారు బదిలీ కోసం అభ్యర్థన చేసుకుంటే వీలైనంత వరకు నిబంధనల మేరకు వారికి నచ్చిన ప్రదేశంలో పోస్టింగ్ ఇస్తారు.,భార్యాభర్తలిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు అయిన సందర్భంలో వారిద్దరినీ ఒక స్టేషన్‌లో లేదా ఉన్న స్టేషన్‌లలో(ఒకరి దగ్గరకు మరొకరు) పోస్టింగ్ ఇస్తారు. నోటిఫైడ్ ఏజెన్సీ ప్రాంతాల్లోని అన్ని పోస్టులను ముందుగా భర్తీ చేయాలి. ఆ తర్వాత ఐటీడీఏ యేతర ప్రాంతాల్లో బదిలీ చేయాలి.8.ఐటీడీఏ ప్రాంతాల బదిలీలో ముందుగా అంతర్గత, వెనుకబడిన ప్రాంతాలు ఖాళీల భర్తీ చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి.9.ఐటీడీఏ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉద్యోగులు (లోకల్ క్యాడర్లు, జోనల్ కేడర్లు) రెండు కంటే ఎక్కువ సంవత్సరాలకు పనిచేస్తున్న వారికి నచ్చిన స్టేషన్లకు బదిలీ చేయవచ్చు.

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను నిలదీయండి

### స్పీకర్ అయ్యన్న

మొదటి పేజి తరువాయి

ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీయాలని కోరారు. ప్రతిపక్ష వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వస్తే తప్పకుండా వారికి మాట్లాడే అవకాశం ఇస్తానని చెప్పారు. ఇక జగన్ ప్రతిపక్ష హోదాపై చట్టపరిధిలో ఉన్నట్లుగానే వ్యవహరించడం జరుగుతుందని ఈ సందర్భంగా స్పీకర్ తెలియజేశారు. అలాగే ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన 80 మంది ఎమ్మెల్యేలకు త్వరలోనే శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. దీనిలో భాగంగా రాజకీయ విలువలు, ప్రజా సేవ, సామాజిక బాధ్యతపై వారికి అవగాహన కల్పిస్తామని అన్నారు. ఇక రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రావడంతో తిరిగి మంచి రోజులు వచ్చాయన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, వచ్చే ఐదేళ్లలో రాష్ట్రానికి పునర్వైభవం రావాలని శ్రీవారిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని అయ్యన్నపాత్రుడు తెలిపారు.సభా సంప్రదాయాలను పాటించి రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సభ్యులు మాట్లాడాలన్నారు.అసెంబ్లీలో ప్రతి అంశంపై చర్చ జరగాలని..అప్పుడే ప్రజలకు అవగాహన వస్తుందని పేర్కొన్నారు. ఏ పార్టీకైనా నేను చెప్పదలుచుకున్న విషయం ఒక్కటే. అసెంబ్లీలో సభా సంప్రదాయాలను పాటించి రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాట్లాడాలి అని అయ్యన్న పాత్రుడు కోరారు.

### జగన్ కు ప్రతిపక్ష నేత హోదా - తేల్చేసిన స్పీకర్..!!

**అమరావతి,:**ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కీలక వ్యాఖ్యలు చేసారు. గత ఐదేళ్లలో కొంతమంది రాక్షసుల చేతిలో ఏపీ రాష్ట్రం నష్టపోయిందని విమర్శించారు. కూటమి పాలనతో తిరిగి రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని అనుకుంటున్నామని అన్నారు. ప్రజలు మంచి తీర్పునిచ్చి పనిచేసే నాయకుడిని ఎన్నుకున్నారని తెలిపారు. రానున్న ఐదేళ్లలో రాష్ట్రానికి పునర్వైభవం రావాలని శ్రీ వేంకటేశ్వరస్వామిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని పేర్కొన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన 80 మంది ఎమ్మెల్యేలకు త్వరలోనే శిక్షణ ఇస్తామని తెలిపారు. రాజకీయ విలువలు, ప్రజా సేవ, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో కొంతమంది రాక్షసుల చేతిలో ఏపీ రాష్ట్రం నష్టపోయిందని విమర్శించారు. తాను స్పీకర్ గా అందరికీ సమాన అవకాశాలిస్తానన్నారు అయ్యన్న. జగన్, వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వస్తే మాట్లాడే అవకాశం ఇస్తానని తెలిపారు. జగన్ కి కూడా అవకాశమిస్తామని, అపోహలు పెట్టుకోవద్దని చెప్పారు. బయట మాట్లాడతానంటే తనకు సంబంధం లేదని స్పష్టం చేశారు. జగన్ ప్రతిపక్ష హోదా అంశంపై చట్టపరిధిలో ఉన్నట్లుగానే వ్యవహరిస్తామని పేర్కొన్నారు. సభ కట్టుబాట్లు, పద్ధతులకు కట్టుబడి మాట్లాడితేనే అసెంబ్లీకి మర్యాద అని చెప్పారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు. వాటిని ఉల్లంఘిస్తే మాత్రం తాను ఊరుకోబోనన్నారు. స్పీకర్ గా తన పరిధి మేరకు అలాంటివి జరక్కుండా చూస్తానన్నారు. సభా గౌరవాన్ని నిలబెట్టాల్సిన అవసరం ప్రతి సభ్యుడికి ఉందని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

## ఎయిర్‌పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో

మొదటి పేజి తరువాయి



కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన అథ్లెట్లు సాధించినవే కావడం గమనార్హం. కాగా యూనివర్సిటీ సందర్శన సందర్భంగా పారిస్ ఒలింపిక్స్‌లో విలువిద్య పోటీల్లో మూడు బంగారు పతకాలు సాధించిన లిమ్ సి హైయోన్‌తోనూ సీఎం భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలను సాంకేతిక భాగస్వాములుగా చేర్చుకుని భవిష్యత్తు ఒలింపిక్స్ విజేతలకు శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం సమీక్ష

కొత్త హైకోర్టు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రో మార్గం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీలో రేడియల్ రహదారులు అభివృద్ధి చేసే విధంగా ప్రణాళికలు ఉండాలని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, సీఎంవో అదనపు కార్యదర్శి అజిత్‌రెడ్డి, హెచ్‌ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, రంగారెడ్డి కలెక్టర్ శశాంక్‌లతో శనివారం తన నివాసంలో సీఎం సమీక్షించారు. రోడ్డు, మెట్రో మార్గాలకు సంబంధించి భూసేకరణ, ఇతర అంశాలపై అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. వీలైనంత త్వరగా పూర్తి స్థాయి ప్రణాళిక, రూట్ మ్యాప్ సిద్ధం చేయాల, యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# నేడే శ్రీ జయ కంబగిరి స్వామి, శ్రీ సాక్షి చౌడేశ్వరి దేవి ఉత్సవాలు





యాడికి, (శుభోదయం న్యూస్) : మండలంలోని చింతలాయపల్లి గ్రామంలో శ్రీ జయ కంబగిరి స్వామి, శ్రీ సాక్షి చౌడేశ్వరి దేవి దేవాలయంలో 2 వ వార్షికోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ నివాహకులు తెలియజేశారు.స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర శ్రావణ శుద్ధ పౌర్ణమి సోమవారమునకు సరియగు ఈనెల ఆగస్టు 19వ తేదీన సోమవారం ఉదయం గణపతి పూజ, అభిషేకం, పుణ్య వాహచనం, పూర్ణాహుతి తదనంతరం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శ్రీ జయ కంబగిరి స్వామి ఉత్సవ మూర్తిలకి ఉదయం 10:08 నిమిషాల నుండి మధ్యాహ్నం 12:15 నిమిషాలకు అభిజిత్ లగ్నం నందు శ్రీ జయ కంబగిరి స్వామి కళ్యాణం లో జరుగుతుంది. శ్రీ అవధూత లక్ష్మీరంగమ్మ తల్లి (తిమ్మనచెరువు) ఆధ్వర్యంలో వారి శిష్యుడైన శ్రీమతి వంకం లక్ష్మీనారాయణమ్మ, శ్రీ వంకం రంగుడు కుమారుడు శ్రీ వంకం గోవర్ధన్ స్వామి స్వయస్తాలతో దేవ సంకల్ప బలంతో నిర్ణయించబడింది. కావున భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన ప్రసాదాలను స్వీకరించి స్వామివారి కృపకి పాత్రులు కాగలరని పై పూజా కార్యక్రమాలలో భక్తులందరూ పాల్గొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# అర్హులైన వారికి న్యాయసే వాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం



రాజుపాలెం, (శుభోదయం న్యూస్) : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు వారి ఆదేశానుసారం సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వెంకట నాగ శ్రీనివాసరావు సూచనల మేరకు పారా లీగల్ వాలంటీర్ కోటా బాబురావు ఆధ్వర్యంలో కళాశాల డైరెక్టర్ కోనేటి నరసింహారావు అధ్యక్షతన పల్నాడు జిల్లా, రాజుపాలెం మండలం, కొండమోడు పీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా పల్నాడు జిల్లా శాఖ అధ్యక్షుడు గరికపాటి శంకర్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పి.ఎల్.వి. బాబురావు మాట్లాడుతూ నేటి సమాజంలో చట్టాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, దేశంలో సైబర్ నేరాలు పెరిగిపోయాయని, సైబర్ నేరాలు పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని, ఏ యాప్ పెడితే ఆ యాప్ లు ఓపెన్ చేయకూడదని సూచించారు. సమాజంలో మహిళల పట్ల లైంగిక దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆడపిల్లల చదువు అవనికి వెలుగని,బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు అనేక చట్టాలు చేశాయని, మండల న్యాయ సేవ సాధికార సంస్థ ద్వారా ఎస్సీ, ఎస్టీ, పిల్లలు,వృద్ధులు,మహిళలు, ప్రత్యేక అవసరాలు కలవాళ్ళు, ప్రకృతి విపత్తు బాధితులకు ఉచిత న్యాయ సహాయం న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు.చదువే సమాజాభివృద్ధికి మూలం అని, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలని,ఒక లక్ష్య సాధనతో విద్యార్థులు బాగా చదివి ఉన్నతవంతులుగా ఎదగాలని సూచించారు.నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు గరికపాటి శంకరరావు మాట్లాడుతూ న్యాయ విజ్ఞాన సదస్సు ఎంతో ఉపయోగకరమైనదని,ఉచిత న్యాయ సహాయం అర్హులైన వారికి మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందుతుందని తెలిపారు. నేషనల్ యాంటీ క్రైమ్ అండ్ హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా సంయుక్త కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు చెప్పినట్టు నడుచుకోవాలని చదువుతోపాటు విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి...




దోమ, (శుభోదయం న్యూస్) : దోమ మండలం తిమ్మాయపల్లి లోని ఎస్ జీ గార్డెన్ లో జరిగిన ఇడిగి వెంకటయ్య గౌడ్ కుమారుడు మహేష్ – గీత ల వివాహానికి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి హాజరు అయ్యి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వేడుకల్లో దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి,వదువరుల బంధువులు, శ్రీనివాస్ గౌడ్,మహిపాల్ గౌడ్, రమేష్ గౌడ్,వెంకటయ్య గౌడ్, గ్రామస్తులు బుగ్గ రాములు, శ్రీనివాస్,తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

## ఇకనుంచి ఫోన్‌పే, గూగుల్‌పేలో

# కరెంట్ బిల్లులు చెల్లించొచ్చు




తనకల్లు, (శుభోదయం న్యూస్) : కరెంట్ బిల్లు చెల్లింపులు ఇకనుంచి ఫోన్ పే మరియు గూగుల్ పే లలో చెల్లించవచ్చని ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఇక నుంచి ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా కరెంట్ బిల్లులు చెల్లించే అవకాశాన్ని కల్పించాయి. ఈ రెండు భారత్ బిల్ పేలో చేరకపోవడంతో ఆర్‌బీఐ ఆదేశాల మేరకు గతంలో రాష్ట్రంలోని విద్యుత్తు సంస్థలు ఈ మేరకు నిలిపివేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ఇవి భారత్ బిల్‌పే లిమిటెడ్‌లో చేరడంతో ఈ వెసులుబాటు కలిగింది.

# సిపిఎం పార్టీ పైన, నాయకుల పైన అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి




రామగుండం, (శుభోదయం న్యూస్) : సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు ఏసిపి రమేష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.గత రెండు సంవత్సరాల క్రితం సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన భూ పోరాటంలో ఇల్లు లేని నిరుపేదలు సుమారు 350 మంది ఇల్లు నిర్మించుకొని గంగానగర్ మల్లు స్వరాజ్యం కాలనీలో నివాసం ఉంటున్నారు.ఈ క్రమంలో ఎస్టీపీ నిర్మాణం కోసం స్థల సేకరణలో భాగంగా పేదలు వేసుకున్న 123 మంది ఇండ్లను తొలగించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారు అమెరికా పర్యటనలో ఉండి కాంగ్రెస్ పార్టీ నుండి బాలరాజు, మహంకాళి స్వామి గార్లను సిపిఎం నాయకత్వంతో చర్చలకు పంపించడం జరిగిందని ఈ చర్చల్లో మున్సిపల్ కమిషనర్,ఏసిపి,డిసిపి గార్లు కూడా పాల్గొన్నారు అన్నారు. మల్లు స్వరాజ్యం కాలనీలోనే ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశానికి వీరంతా హాజరై బాధితులకు పక్కనే ఉన్న స్థలంలో పునరావాసం కల్పిస్తామని, ఇందిరమ్మ ఇంటి పథకం అమలు చేస్తామని చెప్పడం జరిగింది. అందుకు సమ్మతించి సిపిఎం పార్టీ నాయకత్వం మరియు బాధితులు అందరూ ఒప్పుకొని ఇండ్ల తొలగింపుకు సహకరించడం జరిగింది.వాస్తవాలు ఇలా ఉంటే కొంతమంది నిజా నిజాలు తెలుసుకోకుండా స్థానిక ఎమ్మెల్యే తోని సిపిఎం పార్టీ నాయకత్వం కుమ్మక్కయ్యి ఇండ్ల తొలగింపుకు సహకరించారని, డబ్బులు తీసుకున్నారని పోస్టులు పెడుతున్నారు. సిపిఎం పార్టీకి ఎమ్మెల్యేతో గానీ, ఇతరులతో గాని కుమ్మక్కు అవ్వాల్సిన అవసరం లేదని సిపిఎం పార్టీ ఎప్పుడైనా పేదల పక్షాన పేదలకు న్యాయం జరిగేంతవరకు నిలబడుతుందని, అందుకోసం ఎంతవరకైనా పోరాటం చేస్తుందని అన్నారు. కొంత మంది పని కట్టుకొని నిజానిజాలు తెలుసుకోకుండా ఫేస్బుక్లో, వాట్సాప్ లో సోషల్ మీడియాని వేదికగా చేసుకుని లైవ్ లు పెడుతూ సిపిఎం పార్టీ నాయకత్వాన్ని, అదేవిధంగా పార్టీని బదనం చేసే విధంగా కొంతమంది పోస్టులు పెడుతున్నారని, ఇలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ బృందం ఏసిపి గారికి తెలియజేయడం జరిగింది. అందుకు తాను కచ్చితంగా అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమార్ స్వామి, ఎరవెల్లి ముత్యంరావు, ఏ మహేశ్వరి, ఎం రామాచారి, మల్లు స్వరాజ్యం కాలనీ, బాధితులు క్రాంతి, భాస్కర్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీలా గోవింద్ జన్మదిన వేడుకలు



అనకాపల్లి, (శుభోదయం న్యూస్) : అనకాపల్లి జిల్లా అనకాపల్లి మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు.ముందుగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో బండారు ప్రసాద్ పీలా గోవింద్ సత్యనారాయణ సత్యనారాయణ సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, మాడుగుల నియోజకవర్గ ఇన్చార్జ్ పీవీజే కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ జన్మదిన వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పీలా గోవింద్ మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వంలో నాయకులు అభిమానులు కార్యకర్తలు సమక్షంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం చాలా సంతోషం కలిగించిందని పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తొందర్లోనే నామినేట్ పదవులతో గుర్తిస్తామని పీలా గోవింద సత్యనారాయణ తెలియజేశారు.ఈ సందర్భంగా పీలా గోవింద సత్యనారాయణ తుమ్మపాల మాజీ సర్పంచ్ కర్రి సన్యాసినాయుడు( బాబి), మార్టూరు మాజీ వైస్ సర్పంచ్ కరణం శ్రీనివాసరావు,కర్రి రమేష్,ఈర్లే ఆనంద్, లంక శ్రీను కార్యకర్తలు పెద్ద గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నేడు రక్షా బంధనం - రాఖీ పూర్ణిమ



తనకల్లు, (శుభోదయం న్యూస్): రక్షాబంధన్ ఎలా ప్రారంభమైందంటే ...పూర్వం దేవతలకు, రాక్షసుల కు మధ్య పుష్కరకాలం యుద్ధం సాగింది. యుద్ధంలో ఓడిపోయిన దేవతల రాజు దేవేంద్రుడు నిర్వీర్యుడై, తన పరివారమంతటినీ కూడగట్టుకొని అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సాహాయతను చూసిన ఇంద్రాణి తరుణోపాయం ఆలోచిస్తుంది.రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని తెలుసుకొని భర్త దేవేంద్రుడికి సమరం చేయడానికి ఉత్సాహాన్ని కల్పిస్తుంది. సరిగ్గా ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ పరమేశ్వరులను , లక్ష్మీనారాయణులను పూజించి రక్షాను దేవేంద్రుడి చేతికి కడుతుంది. అది గమనించిన దేవతలందరూ వారు పూజించిన రక్షలను తీసుకువచ్చి ఇంద్రుడికి కట్టి పంపుతారు.సమరంలో గెలిచిన ఇంద్రుడు తిరిగి త్రిలోక ఆధిపత్యాన్ని పొందుతాడు. శచీదేవి ప్రారంభించిన ఆ రక్షాబంధనమే నేడు రాఖీ పండుగగా ఆచారమైందని పురాణాలు చెబుతున్నాయి.

### రాఖీపౌర్ణమి చరిత్ర..

### ద్రౌపది - శ్రీకృష్ణుని బంధం

ఇతిహాసాల ప్రకారం చూస్తే ద్రౌపది , శ్రీకృష్ణుడి కి



అన్నాచెల్లెల అనుబంధం అత్యంత గొప్ప అనుబంధంగా కనిపిస్తుంది. శిశుపాలుడి ని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన కృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుందట. అది గమనించిన ద్రౌపది తన పట్టుచీర కొంగు చింపి వేలికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తాడు. అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడు...

### శ్రీ మహావిష్ణువు - బలిచక్రవర్తి

శ్రీ మహావిష్ణువు బలి చక్రవర్తి కోరిక మేరకు అతనితోపాటు పాతాళంలో ఉండిపోతాడు. శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధంకట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకొనిపోతుంది. అందుకే రక్షాబంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడింది.

# పిడుగుపాటుకు 25 గొర్రెలు మృతి



తనకల్లు, (శుభోదయం న్యూస్): ఆదివారం మధ్యాహ్నం 3:30 లకు పిడుగు పాటు కారణంగా తుమ్మలబైలు పంచాయితీ పోతినేపల్లి లో ఉండే పి. వెంకటరమణ అను గొర్రెలకాపరికి సంబంధించిన 25 గొర్రెలు ,మేకలు, ఒక ఆవు మృత్యువాత పడ్డాయి. ఈ పిడుగుపాటు వల్ల తనకున్న గొర్రెలు చనిపో వడంతో చాలా నష్టపోయాడు అని ఆ ఊరిప్రజలు సానుభూతి చూపిస్తూ ప్రభుత్వమే ఆదుకోవాలని అనుకుంటున్నారు.

# ప్రమాదవశాత్తు బావిలోపడి పాడి ఎద్దు మృతి



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్) : అడ్డగూడూర్ మండల పరిధిలోని ఆజీంపేట గ్రామంలో ఆదివారం కాడిఎద్దు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు , బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం ఆజీంపేట గ్రామానికి చెందిన నోముల పిచ్చయ్య అనే రైతు పత్తి చేనులో గుంటుక తోలి రోజువారీగా మేతకు తోలుకెళ్తుండగా దారి పక్కనే ఉన్న బావిలో ఎద్దు కాలు జారిపడిపోవడంతో కొద్దిసేపు తర్వాత ఆ ఎద్దుమృతి చెందిందని బాధిత రైతు బోరున విలపించాడు.తదనంతరం బాధితుడు మాట్లాడుతూ...తన వద్ద ఉన్నదాంతో తోడుగా అప్పుగా తెచ్చి మొత్తంవ్యవసాయం మీదనే పెట్టుబడి పెట్టానని ఇలా ప్రమాదవశాత్తు ఎద్దు చనిపోవడం చాలా బాధాకరమని తన వద్ద చిల్లిగవ్వ లేదని ఎద్దు విలువ సుమారు 65 వేల వరకు ఉంటుందని ఈ పెట్టుబడి సమయంలో మరోక ఎద్దును తీసుకునే స్థోమత తమ కుటుంబానికి లేదని మమ్ములను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధిత రైతు వాపోయాడు.

# తెలంగాణ మహిళా మిత్ర ఆధ్వర్యంలో వృక్షాబందన్ వేడుకలు



గోదావరి (శుభోదయం న్యూస్) : స్థానిక ఎన్టీపీసీ, అన్నపూర్ణ కాలనీలో తెలంగాణ మహిళా మిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ ఆధ్వర్యంలో వృక్షాబందన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ మహిళా మిత్ర సభ్యురాల్లు వృక్షానికి రక్షా బందన్ కట్టారు.అనంతరం మాట్లాడుతూ " వృక్షాలు మానవ మనుగడకు రక్షణగా అనాదిగా నిలుస్తున్నాయని, వృక్షాలను మనందరం కాపాడితే అవి మనుషులకు, పర్యావరణానికి, జీవకోటి అంతటికి రక్షణగా ఉంటాయని, మనందరం చెట్లను, వృక్షాలను రక్షించుకోవాలని, అందుకోసమే వృక్షాలకు రక్షబందనం కట్టి వృక్షాబందన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని" అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళా మిత్ర అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, మేడగోని స్వప్న గౌడ్, శ్యామల, జక్కెన శ్రీలత, గోలివాడ సరిత, నసీమా, అక్తర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్క దాడిలో మహిళకు గాయాలు



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్) : అడ్డగూడూరు మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో ఆదివారం పిచ్చి కుక్క దాడిలో బొమ్మగాని ఎల్లమ్మకు తీవ్రంగా గాయాలు కాగా హైదరాబాద్ తరలించారు.అటువైపుగా ఊరు చివార్లో గ్రామంలో మేతకు వెళ్ళిన బర్రెలను కూడా కరిచిందని అలాగే గ్రామంలో ఆ పిచ్చి వీరవిహారం చేయడంతో గ్రామస్తులు పిచ్చి కుక్కను వెంబడించి తరిమి తరిమి చంపేశారు.తదనంతరం లక్ష్మీదేవికాల్వ గ్రామస్తులు మాట్లాడుతూ....గ్రామంలో వీధి కుక్కల బెడుదా చాల ఎక్కువగా ఉందని ఒక్క లక్ష్మీదేవికాల్వ గ్రామంలోనే కాదని మండలానికి కూడా వివిధ పనులపై వాహానాలపై వెళ్ళి వస్తుండగా చాలా వరకు వీధి కుక్కలు వాహానాలను వెంబడించి పలువురిని గాయాలు చేసిన సంఘటనలు కోకొల్లలని అలాగే రాత్రి వేళల్లో కూడా పక్కకాలని వాసులు దగ్గరకు వెళ్దామంటే కూడా కుక్కలు వెంబడిస్తూ గాయాలు చేస్తున్నాయని ఇలా చేయడం వలన చాలా ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి వీధి కుక్కల బారి నుండి గ్రామాల్లో ఉన్న ప్రజలకు రక్షణ కల్పించవలసిందిగా కోరారు.

# అక్క కోసం అరుదైన చిన్న పది పైసల నాణాలతో అద్భుత రాఖీ

## రూపొందించి అక్కకు అంకితమిచ్చిన రామకోటి రామరాజు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్):రాఖీ పౌర్ణమి సందర్భంగా రామకోటి రామరాజు తన అక్కకోసం కంటికి కనిపించని అరుదైన చిన్న పదిపైసలు (1988) నాటి నాణాలు సేకరించి వెయ్యికి పైగా ఉపయోగించి 10అడుగుల భారీ రాఖీ చిత్రాన్ని అద్భుతంగా రూపొందించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన అక్కకు అంకితమిచ్చారు సిద్దిపేట జిల్లా గజ్వేల్





పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్న చెల్లెలు, అక్క తమ్ముడు జరుపుకునే మహత్తరమైన పండుగన్నారు. మా అక్క జ్ఞాపకాలు నాలో పదిల పర్చుకొని నాలో ఉన్న కళకు పదును పెట్టి మా అక్క రాఖీ కట్టిన చేతితోనే ఈ అద్భుత రాఖీ చిత్రాన్ని రూపొందించి మా అక్క సంధ్యారాణికి అంకితమిచ్చానని తెలిపాడు. తను లేకపోయినా తన జ్ఞాపకలు మనసులో పదిలంగా దాచుకున్నానని రామకోటి రామరాజు తెలిపారు.

### ఈ నెల 20న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో

# మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్)::తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ నెల 20న మంగళవారం పర్యటించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా తొలుత పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారన్నారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో పబ్లిక్ హెల్త్ సెంటర్ ను, అశ్వారావుపేట మండలంలోని నారాయణపురం, వినాయకపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాలను ప్రారంభిస్తారని తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి కార్యకలాపాలపై జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు.

## నూతన వధువు పవిత్రను ఆశీర్వదించిన దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు వాస్తవ్యులు దారపనేని రాజేంద్ర, ధర్మపత్ని అన్నపూర్ణమ్మల ఏకైక పుత్రిక పవిత్రను కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆదివారం రాత్రి పీసీ పల్లి మండలం చిరుకూరి వారి పల్లె గ్రామ వాస్తవులు చిరుకూరి వెంకటేశ్వర్లు ధర్మపత్ని వెంగమ్మ దంపతుల ఏకైక కుమారుడు శ్రీనివాస్ తో వివాహం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం దారపనేని చంద్రశేఖర్ నూతన వధువుకు అక్షింతలతో ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. దారపనేని జనార్ధన్ రావు అండ్ బ్రదర్స్, దార పనేని చిన్న చెన్నయ్య, పచ్చావా వెంగయ్య, గడ్డం వెంకటరత్నం, తిరి వీధి కేశవరావు, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య అండ్ బ్రదర్స్, నూతంగి నారాయణ, నరసింహారావు, మానం మల్లికార్జునరావు, దేవరింటి కుటుంబ సభ్యులకు కిష్టమూర్తి, మిరియం సుబ్బరాయుడు (ఎమ్మెస్సార్ చౌదరి), దారపనేని వారి కుటుంబ సభ్యులు, తిరివీధీ వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని నూతన వధువు పవిత్ర ను అక్షింతలతో ఆశీర్వదించి నూతన వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# వేడుకగా రాట ముహూర్తం కార్యక్రమం

## సెప్టెంబర్ 7 నుంచి నాళం భీమరాజు వీధి వినాయకుడి ఉత్సవాలు



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): స్థానిక నాళం భీమరాజు వీధిలోని ప్రాచీన దేవాలయం శ్రీ సిద్ధి లక్ష్మీ వినాయకుడి చవితి నవరాత్రి ఉత్సవాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభంకానున్నాయి. ఆ ఉత్సవాలకు సంబంధించిన రాట ముహూర్తం వేడుక ఆదివారం ఉదయం 8.30 గంటలకు జరిగింది. ఆలయ అర్చకులు మంత్రోచ్చరనల మధ్య ఆయల కమిటీ సభ్యులు మాటూరి రంగారావు, శెట్టి జగదీష్, మాటూరి సిద్ధు, ఎంఎన్ రావు తదితర పెద్దలు రాట ఉంచే గోతిలో పసుపు, కుంకుమ, క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులంతా కలిసి రాటను నిల్చోబెట్టారు. ఈ సందర్భంగా శెట్టి జగదీష్ మాట్లాడుతూ ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. భక్తుల కోర్కెలు తీర్చే స్వామిగా ఇక్కడి వినాయకుడు ఏళ్ల తరబడి పూజలు అందుకుంటున్నాడని వివరించారు. 2019 వరకూ అప్పటి ప్రభుత్వం ఆలయం యొక్క బాగోలు చూసుకునేదని, తదనంతరం 2019 నుంచి 2024 వరకూ ఐదేళ్ల పాటు ఆలయం అభివృద్ధి కానీ, ఆలయ ఉత్సవాలు కానీ గత ప్రభుత్వం చేయలేదని మండిపడ్డారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చిన నేపధ్యంలో స్థానిక ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పర్యవేక్షణలో ఆలయానికి కావాల్సిన అన్ని సదుపాయలు సమకూరుతున్నాయని, ఆయన ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల నేపధ్యంలో ఆలయానికి రంగులు వేయడం భక్తులకు కావాల్సిన ఇతర సౌకర్యాలు సమకూర్చడం జరిగిందన్నారు. అయినవిల్లి ఆలయం తరువాత ఈ ఆలయంలో మూషికం, నంది ఉంటాయని, అలాగే ధ్వజ స్థభం కూడా అయినవిల్లి ఆలయం ఇక్కడ తప్పితే మరే వినాయకుడి ఆలయం వద్ద ఉండవన్నారు. భక్తుల కోర్కెలు తీర్చే స్వామి కాబట్టే నాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జైల్లో ఉన్న సమయంలో ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఈ ఆలయానికి వచ్చి చంద్రబాబు నాయుడు కోసం ప్రత్యేక పూజలు చేశారని శెట్టి జగదీష్ గుర్తు చేశారు. సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు భక్తులు హాజరుకావాలని కోరారు. మాటూరి రంగారావు మాట్లాడుతూ ఈ ఆలయానికి 173 ఏళ్ల చరిత్ర ఉందన్నారు. గోదావరి ఆనకట్ట కట్టిన సమయంలో సర్ ఆర్థర్ కాటన్ ఈ ఆలయానికి వచ్చి పూజలు చేశారని గుర్తు చేశారు. ప్రతి ఏటా ఇక్కడ ఉత్సవాలు నిర్వహించడం, అధిక సంఖ్యలో భక్తులు రావడం పరిపాటన్నారు. సర్ ఆర్థర్ కాటన్ ఈ ఆలయానికి ఒక గంటను కూడా బహూకరించారని గుర్తు చేశారు. ఈ ఆలయం వద్ద 6 లేదా 11 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు కుంటే స్వామి వారి కోర్కెలు తీరుస్తాడని అనేందుకు అనేక ఘటనలు ఉన్నాయన్నారు. అనేక మంది రాజకీయ నాయకులు, సెలబ్రిటీలు, ఐఏఎస్, ఐపీఎస్ తదితర ప్రముఖులు స్వామి దర్శనానికి వస్తుంటారని అన్నారు. నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు తమ బృందం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మద్ది నారాయణరావు, నల్లం ఆనంద్, బ్రింగ్మళ్ల నారాయణ, డాల్డా మురళి, కొత్త రాజేష్, మోతమరి లలిత, కొపర్తి మురళి, పింకేష్ సోహన్, పెద్దమర్ల బద్రి, నిమ్మలపూడి గోవింద్, ఈఓ, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షాబంధన్ జరుపుకునే విధానం



తనకల్లు (శుభోదయం న్యూస్): రక్షాబంధన్ పండుగను భారతదేశంలో, ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో, ఎంతో ఆత్మీయంగా, సంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు. తెలుగు ప్రజలు కూడా రక్షాబంధన్ పండుగను తమ ప్రత్యేకతలతో జరుపుకుంటారు. ఈ పండుగను కుటుంబ ప్రేమ, బంధం, మరియు రక్షణకు సంకేతంగా చూస్తారు.

**రక్షాబంధన్ వేడుకలు:**

**1. తయారీ:**

రక్షాబంధన్ పండుగకు కొన్ని రోజుల ముందు నుండే సోదరీమణులు రాఖీలు కొనుగోలు చేయడం మొదలుపెడతారు. రాఖీలు వివిధ రకాలుగా అందుబాటులో ఉంటాయి, వాటిని జాగ్రత్తగా ఎంపిక చేస్తారు.

**2. స్నానం మరియు పూజ:**

పండుగ రోజు తెల్లవారుజామునే ప్రతి ఒక్కరూ స్నానం చేసి, పూజా గదిలో పూజ సామగ్రి సిద్ధం చేస్తారు. దేవునికి పూజ చేసి, సోదరులకు రాఖీ కట్టే సమయానికి శుభముహూర్తం చూసుకుంటారు.

**3. రాఖీ కట్టడం:**

సోదరీమణులు తమ సోదరులకు రాఖీని కడతారు. రాఖీ కట్టిన తరువాత, సోదరుడు తన సోదరికి శుభాకాంక్షలు తెలుపుతూ, దానికావలసిన ద్రవ్యాన్ని లేదా బహుమతులను అందజేస్తారు. రాఖీ కట్టిన వెంటనే, సోదరి తన సోదరుడి కళ్ళ మీద తిలకం పెట్టి, మిఠాయి తినిపిస్తుంది.

**4. ప్రసాదం పంపిణీ:**

రాఖీ కట్టిన తరువాత, పూజ సమయంలో దేవునికి నివేదించిన ప్రసాదాన్ని అందరికి పంచుతారు. ఈ సమయంలో కుటుంబ సభ్యులందరూ ఒకచోట చేరి ఆనందంగా సంబరాలు జరుపుకుంటారు.

**5. భోజనం:**

**రాత్రి భోజనాన్ని ప్రత్యేక వంటకాలతో కూడిన పందిరిగా ఉంచి చేసుకుంటారు. అన్నీ కుడుతులు, స్వీట్లు ప్రత్యేకంగా వండుకుంటారు.**

**6. సహకార బంధాలు:**

రాఖీ పండుగ కేవలం సోదరుడు-సోదరి మధ్య మాత్రమే కాకుండా, స్నేహితులు మరియు ఇతర బంధువులు కూడా ఈ పండుగను జరుపుకుంటారు. ఈ పండుగకు సంబంధించిన ముఖ్యముగా ప్రేమ మరియు రక్షణ బంధం పట్ల కట్టుబడిన వారందరికి ఇది ఒక పండుగ. ఈ విధంగా రక్షాబంధన్ పండుగను తెలుగువారు ఎంతో ప్రేమ, భక్తి, మరియు ఆనందంతో జరుపుకుంటారు.

# పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఆర్.ఏ.సి.సి. ఐసియు హాస్పిటల్

### -ఆర్ ఏ సి సి ఐ సి హాస్పిటల్ ను ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్



రాజమహేంద్రవరం, (శుభోదయం న్యూస్): పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో అత్యాధునికమైన అన్ని రకాల సౌకర్యాలతో ఆర్ ఏ సి సి ( రాజమండ్రి అడ్వాన్స్ క్రిటికల్ కేర్) ఐసియు హాస్పిటల్ అందుబాటులో ఉందని రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం రాజమండ్రి దానవాయి పేట లోని యూనివర్సల్ హాస్పిటల్ 3 ఫ్లోర్ లో ఆర్. ఏ. సి. సి. ఐసియు హాస్పిటల్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగురు యువ డాక్టర్లు కలసి అంతర్జాతీయ ప్రమాణాలతో ఆర్ఏసిసి ఐసీయూ హాస్పిటల్ లో ప్రారంభించారని తెలిపారు. ఈ హాస్పిటల్ పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. మెడికల్ చెక్ అప్ తోపాటు అన్ని రకాల వైద్య సౌకర్యాలు ఒకే చోట అందుబాటులో ఉంచడం అభినందనీయమని అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు ఈ హాస్పిటల్ అందుబాటులో ఉంటుందని అన్నారు. వైద్య రంగానికి రాజమహేంద్రవరం కేంద్ర బిందువుగా మారిందని అన్నారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాజమండ్రి అడ్వాన్స్ క్రిటికల్ కేర్ ఐ సి యు



ప్రారంభించిన యువ డాక్టర్లను అభినందించారు. డాక్టర్లు చంద్రమౌళి బృందానికి ఈ సందర్భంగా అభినందించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక సౌకర్యాలతో హాస్పిటల్ ఏర్పాటు చేశారని అన్నారు. వైద్యం కోసం హైదరాబాద్, వైజాగ్ వంటి నగరాలకు వెళ్లకుండా రాజమండ్రి లోనే ఆధునిక వైద్య సేవలు పొందవచ్చునని అన్నారు. ప్రజలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలకత్తాలో వైద్యురాలు అత్యాచారం హత్య సంఘటన దేశాన్ని కలచివేసింది అన్నారు. ఈ సంఘటన ప్రతి ఒక్కరు ఖండించాలని పేర్కొన్నారు. నైట్ డ్యూటీ లో ఉన్న డాక్టర్లకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వ హాస్పటల్ వద్ద పోలీస్ నైట్ డ్యూటీ ఉంచాలని కోరారు.రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చి చౌదరి మాట్లాడుతూ మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు సామాన్యుడికి అందుబాటులోకి తీసుకువచ్చిన డాక్టర్ చంద్రమౌళి బృందానికి అభినందనలు తెలిపారు. ఆర్ ఏ సి సి ఐ సి యు హాస్పిటల్ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఉన్నత శిఖరానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. డా. తాటికొండ చంద్ర మౌళి, %వీణ, ణవీ% (క్రిటికల్ కేర్ మెడిసిన్), మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాల ప్రజల ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలను పెంపొందించడానికి ఆర్ ఏ సి సి హాస్పిటల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ హాస్పిటల్ పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో అన్ని రకాల సౌకర్యాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఎల్ మెడికల్ కాలేజీ చైర్మన్ డాక్టర్ గన్నీ భాస్కర్ రావు, చిత్ర దర్శకుడు బుచ్చి బాబు సన, మాజీ



ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఐఎంఏ అధ్యక్షులు డా. గురు ప్రసాద్, ఐ ఎం ఏ కార్యదర్శి పిడుగు విజయభాస్కర్ ,డా. అరుమిల్లి ప్రసాద్ చౌదరి, డా. %రాజ% చక్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

# : హత్యాచార భారతం ఇంకెప్పుడు మారుతుందో



ప్రకాశం జిల్లా బ్యూరో, బ (శుభోదయంన్యూస్):ఏమిటి ఘోరాలమ్మా... ఎన్నెన్ని నేరాలమ్మా.. !ఎదిరించి నిలవాలమ్మ ... నిగ్గదీసి అడగాలమ్మా..! కామాంధుల పట్టి నీవు చెల్లెమ్మా...కఠిన శిక్ష వేయాలమ్మా-చెల్లెమ్మా..!చూపుల్లో కామవాంఛ - మాటల్లో కామవాంఛ...చేతల్లో కామవాంఛ- నిలువెల్లా కామవాంఛే...!ఆటల్లో అశ్లీలత-పాటల్లో అశ్లీలత...బట్టల్లో అశ్లీలత-బ్రతుకంతా అశ్లీలతే ..బడిలో హత్యాచారం-గుడిలో హత్యాచారం...పల్లెలో హత్యాచారం-పట్టణంలో హత్యాచారం...మన భారతమంతా హత్యాచార భారత మాయే చెల్లెమ్మా ...!ఆడవారి మీద దాడి జరుగుతున్న తీరు చూసి- జన్మనిచ్చిన తల్లి , తోడబుట్టిన చెల్లి కూడా జడుసుకుని చావబట్టెను చెల్లెమ్మా...జీవించుట గండమాయెను చెల్లెమ్మా...ఆలిని జూదంలో ఓడిన భారత నీతి..!పడతిని వివస్త్రను చేయబూనిన భారత నీతి..!ఆలు బిడ్డలను అంగడిలో అమ్మిన హరిశ్చంద్రుని ఖ్యాతి..!వివస్త్ర అయినది నీవు కాదు చెల్లెమ్మా- ఈ సమాజం.ప్రతి స్త్రీలో కనపడదా ... ఓ మాతృమూర్తి కామాంధులకు,,కానరావా వారి ఆక్రందనలు... మదాంధులకు.

రచయిత....గుండ్రా మనోజ్ కుమార్ సౌత్ ఇండియా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతంరి,శ్రీ వివేకానంద హై స్కూల్, వింజమూరు, నెల్లూరు జిల్లా.

# మొక్కల సంరక్షణ జీవకోటికి ప్రాణాధారం



రాజమహేంద్రవరం, శుభోదయం న్యూస్: మొక్కల సంరక్షణ జీవకోటికి ప్రాణాధారమని ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషదాయకమని జనసేన పార్టీ నగర ఇన్చార్జ్ అను శ్రీ సత్యనారాయణ పేర్కొన్నారు. శ్రీ అమ్మఒడి సేవా తరంగిణి ఆధ్వర్యంలో ఎ.బి.వి.పి.లోని స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ విభాగం వారు, చేతనా ప్రకృతి సేవా సంస్థ వారు సహకారములతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా 750 మొక్కలు నాటే కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన పార్టీ నగర ఇన్చార్జి అను శ్రీ సత్య నారాయణ బృందం చేతుల మీదుగా మొక్కలు నాటి ,శ్రమదానం చేసిన సేవకులకు పుస్తక పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అను శ్రీ సత్య నారాయణ మాట్లాడుతూ సేవా తరంగిణి మొక్కలు నాటడమే కాదు వాటిని రక్షణ కూడా చేసే విధంగా ఆలోచించడం చాలా గొప్ప విషయమన్నారు. శ్రీ అమ్మ ఒడి సేవా తరంగిణి స్థాపించి 12 సంవత్సరాలైన సందర్భంగా ఈ సంవత్సర కాలంలో ఐదు వేల మొక్కలు నాటి రక్షించే కార్యాన్ని తలపెట్టిందని, ప్రకృతిని రక్షించే ఈ దివ్య కార్యము చాలా ఆనందకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా పుష్కర మహోత్సవాలలో భాగంగా సేవాతరంగిణి చేపట్టిన 108 ఆలయాల వద్ద 108 ఉచిత శ్రీనివాస కల్యాణ మహోత్సవముల స్వాగత సమితి సభ్యునిగా నేను చేరడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని,మా వంతు సహకారాలు సేవా సంస్థ కు ఎల్ల వేళలా వుంటుందని అన్నారు.శ్రీ అమ్మఒడి సేవా తరంగిణి ఆధ్వర్యంలో ఎ.బి.వి.పి.లోని స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ విభాగం వారు, చేతనా ప్రకృతి సేవా సంస్థ వారు సహకారములతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా 750 మొక్కలు నాటే కార్యక్రమమును నిర్వహించారు. అనంతరం సేవా తరంగిణి అధ్యక్షులు విజయ స్వామి, కార్యదర్శి శివ స్వామి మాట్లాడుతూ చిరంజీవి ఇషా ప్రథమ జన్మదిన సందర్భంగా నాయుడు గారి వంటిల్లు అధినేత శ్రీమాన్ రాకేష్, రమాదేవి దంపతులు ఈ కార్యక్రమానికి సహకరించారన్నారు. తుంగల రాకేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ వేడుకల సందర్భంగా ప్రకృతి రక్షణ కార్యాలు చెప్పటినట్లయితే భావి తరాలు,పర్యావరణం బాగుపడుతుందని,ఈ విషయంలో సేవా తరంగిణి కృషి చాలా విశేషంగా వుందని అన్నారు. సేవా తరంగిణి సభ్యులు కురుమళ్ళ నాగ వెంకట ధన లక్ష్మి, బూటి నాగమణి, ఐసెట్టి వీర వెంకట సత్యనారాయణ, లోకేష్, దొరబాబు, కోయ దుర్గా భవాని, సాయి భరద్వాజ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# వివాహితపై సామూహిక అత్యాచారం



(శుభోదయం న్యూస్):భర్తతో కలిసి మద్యం తాగిన కొందరు యువకులు.. తర్వాత అతన్ని కొట్టి భార్యపై సామూహిక అత్యాచారం చేశారు. ఏలూరులో శుక్రవారం అర్ధరాత్రి దాటాక ఈ ఘటన చోటుచేసుకుంది. మూడు పోలీసుస్టేషన్లకు కూతవేటు దూరంలో ఈ దారుణం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెదవేగి మండలం విజయరాయికి చెందిన వ్యక్తి, అతని రెండోభార్య ఏలూరు రామకోటి ప్రాంతంలో ఉంటున్నారు. 15రోజుల క్రితం నగరానికొచ్చిన వీరు పగలు హోటల్లో పనిచేస్తుంటారు. రాత్రిళ్లు రామకోటిలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ హించే స్టేజీ అరుగులపై విశ్రమిస్తారు. అద్దె ఇల్లు దొరి కితే వెళదామని అనుకుంటున్నారు. నగరానికి చెందిన ముగ్గురు యువకులు వారికి పరిచయమయ్యారు. వారు చిన్న చిన్న పనులు చేసుకుంటూ జులాయిగా తిరుగుతుంటారు. శుక్రవారం అర్ధరాత్రి ముగ్గురు యువకులు, విజయరాయి వ్యక్తి కలిసి మద్యం తాగారు. ఆ పక్కనే అతని భార్య నిద్రిస్తోంది. మద్యం మత్తు ఎక్కాక . ముగ్గురు యువకులు అతనిపై దాడి చేశారు. అనంతరం పక్కనే నిద్రిస్తున్న అతని భార్యను కొద్ది దూరం లాక్కెళ్లి అత్యాచారం చేశారు. అనంతరం ఆమె ముఖంపై దాడి చేశారు. ఈ అఘాయిత్యాన్ని అడ్డుకోలేని భర్త కేకలు వేస్తూ పక్కనే ఉన్న రోడ్డుపైకి వచ్చి అటుగా వెళ్తున్న యువకుడికి విషయం చెప్పి రక్షించాలని కోరాడు. ఆ యువకుడు స్పందించి ఘటనా స్థలానికి వస్తుండగా నిందితులు ముగ్గురూ పరారయ్యారు.100కు కాల్ చేసినా స్పందించలేదుడయల్ 100కు కాల్ చేసినా సరిగా స్పందించలేదని అక్కడికొచ్చిన యువకుడు చెబుతున్నారు. 100కు కాల్ చేసి చెప్పగా చూస్తాం.. ఎక్కడ అంటూ ముభా వంగా మాట్లాడారని, సరిగా స్పందించలేదన్నారు. తర్వాత సమీపంలోని వన్టైన్ పోలీసుస్టేషన్కు వెళ్లి విషయం చెప్పగా పది నిమిషాల్లో పోలీసులు ఘటనా స్థలానికి వచ్చినట్లు చెప్పారు. అత్యాచారం ఘటనలో నిందితులు ముగ్గురినీ ఏలూరు వన్టౌన్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. చెంచుల కాలనీకి చెందిన నూతిపల్లి పవన్, లంబాడీపేటకు చెందిన నారపాటి నాగేంద్ర, మరడాని రంగారావు కాలనీకి చెందిన గడ్డి విజయ్కుమార్ అలి యాస్ నానిలను వన్టేన్ ఎస్సై లక్ష్మణ్బాబు, సిబ్బంది అరెస్టు చేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు.

# కార్పొరేషన్ ప్రధాన మరియు జోనల్ కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర




విజయవాడ (శుభోదయం న్యూస్): నగరపాలక సంస్థ సంబంధిత ఫిర్యాదులను ప్రజలు ప్రధమ మరియు జోనల్ కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో దరఖాస్తు చేసుకోగలరని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం లాగా ఈ సోమవారం కూడా విజయవాడ నగరపాలక సంస్థ ప్రధమ మరియు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మూడు జోనల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నరని, ప్రజలు ఉదయం పదిగంటల నుండి తమ ఫిర్యాదులను అందజేయొచ్చని ఈ ప్రకటనలో కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.

# 650 ఎకరాలూ... 700 పశువులూ.. యువరైతుల విజయమిది!



తనకల్లు (శుభోదయం న్యూస్): శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ చుట్టుపక్కల ప్రాంతాల్లో- 'హెబ్బేవు' పేరుతో ఓ 650 ఎకరాల సువిశాల వ్యవసాయ క్షేత్రం ఉంది. అమిత్ కిషన్, ఆశ్రిత్ కిషన్లనే అన్నదమ్ములు దాని నిర్వాహకులు. వాళ్ళు చేసేది పక్కా బిజినెస్! కానీ- అది కేవలం సొంతలాభం కోరుకునే వ్యాపారం కాదు. తమతోపాటూ చుట్టూఉన్న పల్లెవాసులకూ, పశు సంతతికీ, ప్రకృతీ పర్యావరణాలకూ మేలు జరగాలనుకునే వ్యాపారం. సుస్థిరాభివృద్ధి అంటుంటారే... అది! అందుకోసమే పట్నం నుంచి పల్లెవైపొచ్చిన ఈ యువకుల కథేమిటో చూద్దామా...!అమిత్ కిషన్ వాళ్ళ ముత్తాత ఆవులప్పకి పెనుగొండ చుట్టుపక్కల రైతుగా మంచి పేరుంది. భిన్న జాతుల పశువుల్నీ పెంచేవాడాయన. కానీ-ఆయన మనవళ్ల కాలం వచ్చేసరికి ఆ కుటుంబం బెంగళూరులో స్థిరపడింది. మనవళ్ళిద్దరిలో పెద్దవాడైన అమిత్ ప్రైవేటు బ్యాంకు ఉద్యోగి. ఓసారి వృత్తిలో భాగంగా ఒకాయన చేత కోటిరూపాయల బీమా చేయించాడు. ఆ వ్యక్తి ఏడాదిన్నరలో క్యాన్సర్తో చనిపోయాడట. ఆ కుటుంబానికి బీమా డబ్బుల్ని అమిత్ ఇప్పించినా... '35 ఏళ్ళ దాకా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి క్యాన్సర్తో ఎలా చనిపోయాడు?' అన్న ప్రశ్న అతణ్ణి వేధించసాగింది. రసాయనాలు వాడి పండించే ఆహారం ఇందుకో కారణమని నమ్మాడు. అందువల్ల రసాయనాలేవీ వాడకుండా సాగు చేయాలనుకున్నాడు. 2016లో ఉద్యోగానికి రాజీనామా చేసి... సేంద్రియ సాగుపైన విస్తృతంగా పరిశోధన చేశాడు. తమ్ముడితో కలిసి రూ.40 లక్షలు పెట్టుబడిగా పెట్టి రొద్దం మండలంలోని చొళ్లేమఱ్రి గ్రామంలో 16 ఎకరాల పొలం కొన్నాడు. 'జీరో బడ్జెట్' తరహా సేంద్రియ సాగుకి పాడి కూడా అవసరం... ఎకరం పొలానికి కనీసం ఐదు పశువుల ఎరువు కావాలన్నది లెక్క. దాంతో ఒంగోలు, గిర్, కంక్రేజ్, సాహివాల్, జాఫ్రాబాద్ తదితర దేశీయ రకాల పశువుల్నీ కొని తెచ్చారు.రబీ, ఖరీఫ్లన్నా తెలియదు...'కొత్తల్లో మాకు అసలు రబీ, ఖరీఫ్ సీజన్లంటే ఏమిటో కూడా తెలియదు. సాగు పద్ధతుల్ని పుస్తకాల్లో చదవడం తప్ప కాడిపట్టి దున్నడం చేతకాదు. అందుకే రెండేళ్ళపాటు రైతులతో కలిసి పనిచేశాం. నేర్చుకున్నామన్న నమ్మకం వచ్చాక వ్యవసాయం మొదలుపెట్టాం. కానీ... మా పక్క పొలాల రైతులు రసాయనాలు వాడటంవల్ల అక్కడి పంట పురుగులు మా పొలంలోకి వస్తుండేవి. వాళ్ళని రసాయనాలు వాడొద్దంటే మమ్మల్ని పిచ్చివాళ్ళలా చూసేవాళ్ళు. దాంతో అప్పు చేసి మరీ పక్కనున్న భూముల్నీ కొన్నాం. పొలం దున్నేటప్పుడు కనీసం నాలుగడుగులు



లోతుండేలా చూశాము. పశువుల పేడతోపాటూ అరటిపళ్ళనీ ఎరువులుగా వాడాం. అలా- చుట్టుపక్కల రసాయనాలు వాడే పంటభూముల్లో అంతరించిపోయిన వానపాములు మా పొలంలో తొలిసారి కనిపించాయి! వాటిని చూసిన ధైర్యంతోనే వాణిజ్య పంటలు వేశాం' అంటాడు అమిత్. ఈ సాగు కోసమే నిసర్గ ఉడ్స్ ప్రయివేట్ లిమిటెడ్ అన్న సంస్థని ప్రారంభించారు ఈ సోదరులు. తమ క్షేత్రానికి హెబ్బేవు (కొండ వేప) అని పేరుపెట్టారు. వంకాయలూ, బీన్స్ వంటి 40 రకాల కూరగాయలతోపాటూ సెనగ, పెసర, కంది తదితర పప్పు ధాన్యాలనీ పండించారు. 'క్షీర' అనే బ్రాండు పేరుతో పాలు, వెన్న, నెయ్యి, పనీర్లాంటివాటిని అమ్మసాగారు. రకరకాల కూరగాయల నూనెలూ తయారుచేశారు. ఈ ఉత్పత్తుల్ని ఆన్లైన్లో, బెంగళూరులోని హెబ్బేవు ఫ్రెష్ ఔట్లెట్ ద్వారా విక్రయించసాగారు. మరోవైపు వ్యవసాయ క్షేత్ర విస్తీర్ణాన్నీ పెంచుకోసాగారు. చుట్టుపక్కలున్న యువరైతులకి సేంద్రియ వ్యవసాయంపైన అవగాహన కల్పించి సహాయకులుగా చేర్చుకోసాగారు. హెబ్బేవు క్షేత్రం ఇప్పుడు 650 వేరాలకి విస్తరించింది. దాన్లో ఏడొందల దేశీ పశువులున్నాయి. రోజూ ఆరుటన్నుల కూరగాయలూ, 1500 లీటర్ల పాలని 1800 మంది వినియోగదారులకి చేరవేస్తున్నారు. టర్నోవర్ రూ.21 కోట్లు. 250 మంది ఉద్యోగులతోపాటూ... చుట్టుపక్కల ప్రాంతాల్లోని వందలాదిమంది మహిళలకి ఉపాధి చూపిస్తున్నారు.

### పట్నవాసులకూ...

రెండొందల ఎకరాల్లో 'ఫార్మ్-రియల్టీ' కూడా నిర్వహిస్తున్నారు. అంటే- నగరాల్లో ఉన్నవారికి ఇక్కడ 1-12 ఏళ్ళ లీజుకింద వ్యవసాయ క్షేత్రం కొనిపిస్తారు. అందులో వీరే వ్యవసాయం చేస్తారు. పంటని అమ్మాక వచ్చిన రాబడిలో భూమి సొంతదారుకి 80 శాతం అందిస్తున్నారు. ఆ రకంగా సుస్థిరాభివృద్ధిలో పట్నవాసుల్నీ భాగస్వాముల్ని చేస్తున్నామంటున్నారు... అమిత్, ఆశ్రిత్ సోదరులు!

# సుజనా ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

## ఉచిత వైద్య శిబిరంలో సేవలను అందిస్తున్న డాక్టర్ అక్కినేని మణి



పశ్చిమ నియోజకవర్గంలోని (శుభోదయం న్యూస్):పేద మధ్యతరగతి ప్రజల కు ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశంతో సుజనా ఫౌండేషన్ మరియు షేర్ ఇండియా ఫౌండేషన్, సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 16 న పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ప్రారంభించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభిస్తుంది. భవానిపురం ఎన్డీయే కార్యాలయంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని ఆదివారం స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. హెల్త్ క్యాంపు ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో లభించే వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసుకువచ్చి గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు, థైరాయిడ్, టిబి, గుండె సంబంధిత వ్యాధులకు చికిత్సలు అందజేస్తున్నారు.

### ఎన్ ఆర్ ఐ వైద్య కళాశాల వ్యవస్థాపక డైరెక్టర్ అక్కినేని హాస్పిటల్స్ ప్రముఖ గైనకాలజిస్ట్

డాక్టర్ అక్కినేని మణి, ఈ వైద్య శిబిరంలో మహిళలకు చికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మణి, మాట్లాడుతూ ఎమ్మెల్యే సుజనా చౌదరి అత్యాధునిక టెక్నాలజీ ని అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలందరికీ క్వాలిటీతో కూడిన వైద్యాన్ని అందించడం శుభ పరిణామం అన్నారు. ముఖ్యంగా మహిళల కోసం గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల్లో అందించే వైద్య సేవలను సాంకేతిక పరిజ్ఞానంతో అందిస్తున్నామని మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికి వైద్యం అందించాలనె లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని హెల్త్ క్యాంప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బొమ్మకంటి వెంకటరమణ



తెలిపారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేస్తున్నామన్నారు రెండో విడత శిబిరాన్ని ఈనెల 24 నుంచి సెప్టెంబర్ 8 వ తేదీ వరకు చిట్టినగర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో నిర్వహిస్తామని పశ్చిమ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## సైడ్ డ్రైన్ లలో డి సిల్టింగ్ చేయించండి విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



(శుభోదయం న్యూస్): తరచుగా డి సిల్టింగ్ చేస్తూ సైడ్ కాలువల్లో మురుగు నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తన పర్యటనలో అధికారులను ఆదేశించారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర తన పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్, మదర్ తెరేసా జంక్షన్ ప్రాంతాలు పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశుద్ధ నిర్వహణ మెరుగుపరచాలని, తరచుగా సైడ్ డ్రైన్ లలో డి సిల్టింగ్ పనులు చేస్తూ మురుగునీటి ప్రవాహానికి ఎటువంటి అడ్డు లేకుండా చూసుకోవాలని, ఏదైనా ఆటంకాలు గమనిస్తే వెంటనే తగు చర్యలు తీసుకొని మురుగునీరు సక్రమంగా అయ్యేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతోపాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం పాల్గొన్నారు.

## నా మీద (ముమ్మలనేని సునీల్ కుమార్) నమ్మకం తో నాకు ఈ బాధ్యత అప్ప చెప్పిన చిరంజీవి యువత పెద్దలకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు

(శుభోదయం న్యూస్):అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవనీయులైన శ్రీ రవణం స్వామినాయుడు సూచనల మేరకు, అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు శ్రీ లకనం శ్యాం ప్రసాద్ , శ్రీ సోడిశెట్టి కృష్ణ ప్రసాద్ యొక్క ఆదేశాల మేరకు, రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు శ్రీ భవాని ప్రసాద్ యొక్క సలహాలతో, రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు శ్రీ ఇల్లూరి సుగుణ బాబు యొక్క ప్రోత్సాహంతో, ఉమ్మడి కృష్ణాజిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు శ్రీ వర్రే హనుమాన్ ప్రసాద్ నాయకత్వంలో పనిచేయడం నా అదృష్టం గా భావిస్తున్నాను.మనందరికీ ఆరాధ్య నటులు, నిర్మాత, ప్రముఖ సంఘ సేవకులు, చిరంజీవి బ్లడ్ అండ్ ఐ బ్యాంకు వ్యవస్థాపకులు, కేంద్ర మాజీ మంత్రివర్యులు మన దైవ సమానులు పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ శ్రీ కొణిదల చిరంజీవి 69వ పుట్టినరోజు ( ఆగస్టు 22 ) పురస్కరించుకొని ఆగస్టు 15 నుండి జనసేన అధినేత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు అయిన సెప్టెంబర్ 2 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు చిరంజీవి యువత నాయకులందరూ సిద్ధం కండి...కార్యక్రమం విజయవంతం చేయుటకు నా శాయశక్తులా కృషిచేస్తానని విన్నవిస్తున్నాను...



## ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

చింతలపూడి (శుభోదయం న్యూస్):జడ్పీ హైస్కూల్ బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు గా పనిచేస్తున్న వీరాబత్తిన సంపత్ కుమార్ పై సస్పెన్షన్ వేటు, సంపత్ కుమార్ స్వగ్రామం సీతానగరం గ్రామం, చింతలపూడి మండలం8,9 తరగతి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు ఫిర్యాదు చేసిన విద్యార్థులువిద్యార్థుల ఫిర్యాదుతో విచారణకు ఆదేశించిన డీఈవో .విచారణలో విద్యార్థులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా సంపత్ కుమార్ ను సస్పెండ్ చేసిన డి ఇ ఓ అబ్రహం.

## మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను విజయవంతం చేయండి

### మెగా అభిమానులకు పిలుపు



తనకల్లు (శుభోదయం న్యూస్):పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను విజయవంతం చేయాలని అఖిల భారత చిరంజీవి యువత కదిరి నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ కుటాల ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 20.08.24న( మంగళవారం ) ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 2.00 వరకూ మెగాస్టార్ చిరంజీవి మరియు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా కదిరి పట్టణంలో అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర రామ్ చరణ్ యువశక్తి ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ∼ూ చీ+ూబా నూవీజు నందు నిర్వహించడం జరుగుతుంది.కావున మెగా అభిమానులు ఈ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో పాల్గొని విజయవంతం చేయాలని అఖిల భారత చిరంజీవి యువత కదిరి నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణ కుటాల మరియు రాష్ట్ర రామ్ చరణ్ యువశక్తి,యువ ఫౌండేషన్ సభ్యులు గోపీనాథ్,రాజేంద్ర ప్రసాద్ , ముజీబ్,చిన్నా రెడ్డి,కార్తిక్, మిథున్ , షబ్బీర్,సాయి కుమార్ పిలుపునిచ్చారు.

## గంజాయి అక్రమ రవాణాకు వినియోగిస్తున్న అన్ని మార్గాలపై నిఘా విశాఖ రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి, ఐపిఎస్



విశాఖపట్నం (శుభోదయం న్యూస్):రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో గంజాయి నిర్మూలనకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుకు విశాఖ రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి, ఐపిఎస్ ఆగష్టు 17న రేంజ్ పోలీసు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి ఇప్పటి వరకు రేంజ్ పరిధిలో జిల్లా ఎస్పీలు గంజాయి నియంత్రణకు చేపట్టిన చర్యలు, పురోగతి, పరిణామాలు, భవిష్యత్తులో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. గంజాయి అక్రమ రవాణాకు వినియోగిస్తున్న అన్ని మార్గాలపై నిఘా కొనసాగించాలని, కీలక నేరస్తులపై అనుమానిత షీట్లు తెరవాలన్నారు. ఈ ఏడాదిలో రూ. 4.75 కోట్ల విలువ చేసిన 9,517 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని, 545 మందిపై 223 కేసులు నమోదు చేశామని డీఐజీ తెలిపారు. గంజాయి రవాణకు సహకరించిన వారిని కూడా ఆయా కేసుల్లో నిందితులుగా చేర్చి, అరెస్టులు చేయాలని జిల్లా ఎస్పీలను విశాఖ రేంజ్ డీఐజీ శ్రీ గోపినాథ్ జట్టి ఆదేశించారు.ఈ సమావేశంలో విజయనగరం ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, అనకాపల్లి ఎస్పీ శ్రీమతి దీపిక, శ్రీకాకుళం ఎస్పీ శ్రీ మహేశ్వర రెడ్డి, పార్వతీపురం మన్యం ఎస్పీ శ్రీ మాదావ రెడ్డి, అల్లూరి సీతారామరాజు ఎస్పీ శ్రీ అమిత్ బర్ధర్, ఎన్.డి.పి.ఎస్. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ గోవిందరావు పాల్గొన్నారు.

## మోటారు వాహన చట్టం ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



విజయనగరం (శుభోదయం న్యూస్):పట్టణంలో మోటారు వాహన చట్టం ఉల్లంఘించిన వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు ఆగస్టు 18న ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఈ ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా ట్రాఫిక్ సిఐ సూరినాయుడు ఆధ్వర్యంలో ఎస్సైలు శంబాన రవి, లోవరాజు, ఎ.మహేశ్వర రాజు, త్రినాథరావు లు బృందాలుగా ఏర్పడి పట్టణంలోని గంట స్థంభం, ఆర్టీసి కాంప్లెక్స్, మూడు లాంతర్లు, కోట జంక్షన్, ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్, దాసన్నపేట రైతు బజారు, కొత్తపేట నీళ్ల ట్యాంకు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారన్నారు. ముఖ్యంగా మైనరు డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సౌండ్ పొల్యూషన్ కు కారకులైన వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టారన్నారు. వీటితోపాటు ఇర్రెగ్యులర్ నంబరు ప్లేట్స్, నో నంబరు ప్లేట్స్ వాహనాలను కూడా ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహన తయారీలోని సైలెన్సర్ లో మార్పులు చేసి, శబ్ద కాలుష్యంకు పాల్పడడం తీవ్రమైన నేరమని వాహనదారులను హెచ్చరించారు. అటువంటి వాహనాల్ని గుర్తించి, సీజ్ చేసి, తదుపరి చర్యలు నిమిత్తం ట్రాఫిక్ పోలీసు స్టేషనుకు తరలించామన్నారు. మైనర్లకు, వారి తల్లిదండ్రులకు, వారికి వాహనాలు ఇచ్చిన వాహన యజమానులకు



ట్రాఫిక్ పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వాహనదారుల పట్ల ఇకపై కఠినంగా వ్యవహరిస్తామని, తదుపరి చర్యలు నిమిత్తం ఆర్టీఏ కార్యాలయానికి లేదా కోర్టుకు తరలించి, నిబంధనలకు అనుగుణంగా తదుపరి చర్యలు చేపట్టనున్నట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 104 మోటారు సైకిళ్లు సీజ్ చేశామని, వీటిలో ట్రిపుల్ రైడింగ్ 23 కేసులు, 41 మైనరు డ్రైవింగ్ కేసులు, 17 సౌండ్ పొల్యూషన్ కేసులు, ఇర్రెగ్యులర్ నంబరు ప్లేట్స్ వాహనాలపై 12 కేసులు, నో నంబరు ప్లేట్స్ కలిగిన వాహనాలపై 11 కేసులు, డ్రంకన్ డ్రైవ్ చేసిన వారిపై 3 కేసులు, ఎం.వి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 23 ఈ-చలనాలను ట్రాఫిక్ పోలీసులు విధించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.విజయనగరం పట్టణంలో నిర్వహించిన ఈ ప్రత్యేక డ్రైవ్ లో ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు, ట్రాఫిక్ ఎస్సైలు సంబాన రవి, లోవరాజు, మహేశ్వర రాజు మరియు ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## గొట్టికాడు హరిజన వాడ ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక ప్రశాంతం

### విద్యా కమిటీ చైర్మన్ గా తిరునమల్లి శ్యామ్యుల్ వైస్ చైర్మన్ గా రాపూరు చెంచమ్మ




బాలాయపల్లి : (శుభోదయం న్యూస్):గత వారం రోజుల క్రితం జరిగిన పాఠశాలల విద్యా కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు నేపథ్యంలో గొట్టికాడు గ్రామంలో గల హరిజన వాడ ప్రాథమిక పాఠశాలలో రెండు వర్గాల మధ్య విభేదాలతో వాయిదా పడడం విధితమే. ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం మరల రీ పోలింగ్ నిర్వహించారు. సందర్భానుసారంగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.టీడీపీ యువ నాయకుడు అల్లం ప్రతాప్ బలపరిచిన అభ్యర్థులు విద్యా కమిటీ చైర్మన్ గా తిరునమల్లి శ్యామ్యుల్, వైస్ చైర్మన్ గా రాపూర్ చెంచమ్మ, కమిటీ మెంబర్లు ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీ మెంబర్లు, చైర్మన్, వైస్ చైర్మన్ లు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని చేతులెత్తి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాలలో కమిటీ సమావేశం పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నెలకొకసారి ఏర్పాటు చేయాలని పాఠశాల కమిటీ చైర్మన్ మెంబర్లు కోరారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన సమయంలో. అన్నం ,సాంబారు, పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ,విద్యార్థులతో మాట్లాడుతూ నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా అంటూ కమిటీ మెంబర్లు ఆరా తీశారు. నూతనంగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ,కమిటీ మెంబర్లకు టీడీపీ యువ నాయకుడు అల్లం ప్రతాప్ మరియు స్కూల్ టీచర్ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హంసలదీవి బీచ్ లో ఇద్దరు పర్యాటకులు గల్లంతు ఒకరు మృతి, ఇంకొకరు గల్లంతు



అవనిగడ్డ (శుభోదయం న్యూస్):కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం హంసలదీవి బీచ్ లో విషాదం చోటుచేసుకుంది. గుడివాడకు చెందిన ఐదుగురు సముద్రంలో కొట్టుకుపోతుండగా ముగ్గురిని తోటి పర్యాటకులు, మెరైన్ పోలీసులు కాపాడారు. ఇద్దరు సముద్రంలో గల్లంతు కాగా ఒకరి మృతదేహం ఒడ్డుకు కొట్టుకు వచ్చింది. మరో ముగ్గురు సముద్రం నీరు తాగేయడంతో ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన మహిళను షేక్ ఫజల (26)గా గుర్తించారు. గల్లంతైన వ్యక్తినిముషారఫ్(20)గా గుర్తించారు.

## పేదలకు అండదండగా ఆర్థిక సాయం అందించిన జగనన్న సైన్యం



బాపట్ల (శుభోదయం న్యూస్) ఆగస్టు 18 : ఈ రోజు బాపట్ల మండలం వెదుళ్ళపల్లి పంచాయతీ లోని



కొల్లా వెంకయ్య కాలనీలో బాపట్ల జిల్లా వైయస్సార్సీపీ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య తో కలిసి వైసీపీ సీనియర్ నాయకులు %ూా% సద్దాం నియాజీ ఆధ్వర్యంలో అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం అందించారుఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా దాతలు, పార్టీల కు అతీతంగా పార్టీల నాయకులు ప్రభుత్వం ద్వారా అధికారులు అందరూ కూడా బాధితులకు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి సుమారు 2 లక్షలు రూపాయలు నష్టం జరిగిందని వెంటనే స్పందించి ప్రతిఒక్కరూ కూడా బాధితులకు ఆర్థిక సహాయం చేయటానికి ముందుకు రావాలని చల్లా రామయ్య తెలియజేశారు. అనంతరం సహాయం అందించిన దాతలకు కృతజతలు తెలియజేశారు..

## మార్టూరు ఉన్నత పాఠశాల తల్లిదండ్రుల కమిటీలో ఇండిపెండెంట్ అభ్యర్థి ఘన విజయం



అనకాపల్లి, (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా అనకాపల్లి మండలం మార్టూరు గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఎన్నికల్లో అనూహ్యంగా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన కోట్ని సముద్రాలు అలియాస్ బాబూరావు చైర్మన్ గా తమ సమీప ప్రత్యర్థి పోల్నాటి మహేష్ పై రెండు ఓట్లు మెజారిటీతో విజయం సాధించారు అయితే ఈ ఎన్నికల్లో కూటమి తరపున జనసేన పార్టీ కి సంబంధించిన కొమ్మూరి దుర్గా ప్రసాద్ చైర్మన్ అభ్యర్థి గా బరిలో నిలుపగా ఆయన సముద్రాలు చేతిలో తొమ్మిదవ తరగతి లో డైరెక్టర్ స్థాయిలో ఓటమి చెందారు అనంతరం జరిగిన చైర్మన్ ఎన్నికలో అదే పార్టీకి చెందిన పోల్నాటి మహేష్ ను అప్పటికప్పుడు చైర్మన్ అభ్యర్థి గా కూటమి నాయకులు రంగం లోనికి దింపారు అయినప్పటికీ సముద్రాలు అలియాస్ బాబూరావు రెండు ఓట్లు మెజారిటీతో గెలుపొందారు ఈ విజయం తో మార్టూరు గ్రామం లో ప్రధాన పార్టీలకు గట్టి ఎదురు దెబ్బ తగిలినట్టయింది కాగా మార్టూరు ప్రాథమిక పాఠశాల 1 చైర్మన్ గా జనసేన పార్టీ వీర మహిళ పప్పు లలిత విజయం సాధించారు అలాగే ప్రాథమిక పాఠశాల 2 గుంకల్లోవ లో జనసేన పార్టీ సైనికుడు లంక నూకరాజు చైర్మన్ గా విజయం సాధించారు.

## పవిత్ర గుడిలో జూదం, అశాంఘిక శక్తులకు అడ్డాగా మారిందా?





రాజుపాలెం, (శుభోదయం న్యూస్): సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం మండలంలోని పోలీస్ వ్యవస్థ నిద్రమత్తులో వ్యవహరిస్తుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాలు ప్రకారం.రాజుపాలెం మండలం అనుపాలెం గ్రామంలోని పవిత్రమైన బ్రహ్మంగారి దేవాలయంలో రాత్రినక, పగలనక జిగ్గాట పేకాటకు అసాంఘిక శక్తులకు నిలయంగా మారింది. పవిత్ర దేవాలయం పక్కన ఎక్కడబడితే అక్కడ మత్తు పదార్థాలు, నిషేధిత పదార్థాలు అమ్ముతూ, టీ కొట్టును కూడా బెల్ట్ షాపులు గా మార్చేశారు.గతంలో రాజుపాలెం పోలీస్ స్టేషన్ లో దేవస్థానంలో పేకాట ఆడుతున్నారని గతంలో ఎంతోమంది ఫిర్యాదు చేసిననప్పటికి పట్టించుకునే నాథుడు లేడు, నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ పవిత్రమైన దేవాలయంలో అసాంఘిక శక్తులు ప్రవేశించకుండా కట్టడి చేయాలని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, పవిత్రమైన దేవాలయంలో ప్రజలు పూజలు నిర్వహించేలా రాజుపాలెం పోలీస్ శాఖ శ్రద్ధ చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు

## గుండెపోటుతో ఇండియన్ కోస్ట్ గార్డ్ డీజీ రాకేశ్ పాల్ మృతి..



ఇండియన్ కోస్ట్ గార్డ్ డైరెక్టర్ జనరల్ రాకేష్ పాల్ కన్నుమూశారు. గుండెపోటుతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. కోస్ట్ గార్డ్ కు సంబంధించిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో కలిసి రాకేశ్ పాల్ చెన్నై వచ్చారు.అయితే, తీవ్ర అసౌకర్యానికి గురైన ఆయనచెన్నైలోని రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు.ఈ క్రమంలో చికిత్స పొందుతూ రాకేష్ పాల్ మృతి చెందాడు. రాకేష్ పాల్ మరణవార్త విన్న రాజ్‌నాథ్ సింగ్ ఆసుపత్రికి చేరుకుని పాల్‌కు నివాళులర్పించారు. ఇక ఆయన పార్థివదేహాన్ని ఢిల్లీకి తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని అధికారులు పేర్కొన్నారు.రాకేశ్ పాల్ 34 ఏళ్ల పాటు దేశానికి సేవలందించారు. సమర్థ్, విజిత్, సుచేత కృపలానీ, అహల్యాబాయి, సీ-03 తదితర భారత కోస్ట్‌గార్డ్ నౌకలకు ఆయన నేతృత్వం వహించారు. ఆయన పర్యవేక్షణలో పెద్ద ఎత్తున మాదకద్రవ్యాలు, రూకోట్లు విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకుంది. గతేడాది జులై 19న ఐసీజీ 25వ డైరెక్టర్ జనరల్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు.

## ఈనెల 21న భారత్ బంద్.. స్కూల్స్, దుకాణాలు అన్నీ మూత?




దేశంలో వివిధ సమస్యలపై తీవ్ర ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. మణిపూర్ అల్లర్లతోపాటు పశ్చిమ బెంగాల్‌లో డాక్టర్ హత్యాచార సంఘటనతో దేశంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యాపిస్తున్నాయి.ఇక రైతులు కూడా తమ డిమాండ్లపై మరోసారి తీవ్రస్థాయిలో ఉద్యమం నడిపేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే మరో ఉద్యమం రాజుకుంటోంది. ఎస్సీ వర్గీకరణ అంశంపై ఉద్యమిస్తామని ఓ సంఘం ప్రకటించింది. అందులో భాగంగా భారత్ బంద్‌కు ఆ సంఘం పిలుపునిచ్చింది.: విచిత్ర సంఘటన.. రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఫినాయిల్‌తో అభిషేకం1న భారత్ బంద్ఎస్సీ,ఎస్టీ విభజన, క్రిమిలేయర్ మీద సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తున్నట్లు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెలిపింది. కుట్రపూరితంగా ఎస్సీ, ఎస్టీల్లో విభేదాలు సృష్టించడానికి వర్గీకరణను తీసుకొచ్చారని ఆ సమితి ఆరోపించింది. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తాము పోరాటాలు చేస్తామని ప్రకటించింది. అందులో భాగంగా ఆగస్టు 21వ తేదీన దేశవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపింది.ఈ మేరకు హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సమావేశమైంది. ఆ సమితి కన్వీనర్ సర్వయ్య మాట్లాడుతూ.. ఎస్సీలు, ఎస్టీలను రాజ్యాధికారానికి దూరం చేయాలనే కుట్రతో కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ కుట్ర చేసిందని మండిపడ్డారు. ఇది సుప్రీంకోర్టు తీర్పు కాదు అని ఇది బీజేపీ, నరేంద్ర మోదీ తీర్పు అని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సోదరులు ఇప్పటికైనా మేల్కొని వర్గీకరణ వ్యతిరేక నినాదంతో పెద్ద ఎత్తున భారత్ బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. భారత్ బంద్‌తో ఎస్సీ, ఎస్టీల ఐక్యతను కేంద్ర ప్రభుత్వానికి చూపించాలని సూచించారు.

## జూనియర్ డాక్టర్ మౌమిత మరణానికి సంతాపం తెలుపుతూ నిందుతుడిని బహిరంగంగా ఉరి తీయాలని...

### కోవోత్తులతో సంతాపం తెలిపిన అడ్డగూడూర్ మండల యువ నాయకులు.....



అడ్డగూడూర్ (శుభోదయం న్యూస్) : ఇటీవలే కొలకత్తాలో జూనియర్ డాక్టర్ మౌమిత ను కొందరు దుండగులు మానభంగం చేసి హత్యాచారం చేసిన దుండగులను వెంటనే బహిరంగంగా ఉరి తీయాలని అడ్డగూడూర్ మండల కేంద్రంలోని విద్యార్థి యువ నాయకులు బాలెంల అరవింద్,గూడెపు నరేష్ దప్పు గోపిల ఆధ్వర్యంలో .......కోవోత్తులతో నినాదాలు చేసుకుంటూ సంతాపం తెలిపారు.తదనంతరం విద్యార్థి



నాయకులు అరవింద్,,నరేష్ గోపిలు మాట్లాడుతూ.....దైవంతో సమానం అయిన డాక్టర్ వృత్తిలో ఉన్న వారికే దేశంలో రక్షణ లేదంటే దేశం దేశ ప్రజలు ఎటూ వెళుతున్నారో ప్రజలకే తెలియాలని అన్నారు.ఇప్పటికయిన దుండగులను అరెస్టు చేయడం లాంటివి కాలయాపన చేసే కార్యక్రమాలు మానుకోని వెంటనే దుండగులను బహిరంగంగా ఉరితీసే పనులు శరవేగంగా మొదలు పెట్టి ఉరి తీయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు పరమేష్ గూడెపు,గజ్జెల్లి రవి,తాళ్ళపల్లి క్రిష్ణ,బాలెంల అయోధ్య,దప్పు బాబు, పయ్యావుల మత్స్యగిరి,దప్పు పూర్ణచందర్,గూడెపు నవీన్,గూడెపు గోవర్ధన్,తుప్పతి నరేష్,సకినాల మధు,సకినాల చింటు,గుజ్జ రాజు,మెతుకు చింటు,పరిగెల మహేష్,బాలెంల దుర్గా ప్రసాద్,బాలెంల బన్ని,బాలెంల సిద్దు,బాలెంల శివాజీ,మంద మనీందర్,మంద చిన్నా,గజ్జెల్లి రాహుల్,ఎలిజాల అరుణ్,పెరుమాండ్ల బన్ని,ఎలిజాల నిఖిల్,గూడెపు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 24 ఏళ్లకు కలిసిన విద్యార్థుల అనుభూతికి హద్దులు లేవు




రామగుండం: (శుభోదయం న్యూస్) : గోదావరిఖని విద్యానగర్లోని శ్రీరామ విద్యాలయంలో 1999 – 2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా శ్రీరామ విద్యాలయం వ్యవస్థాపకులు, ప్రధానోపాధ్యాయులు పిట్టల రాజేందర్ కు ఘనంగా నివాళులు అర్పించారు. టీచర్లు పద్మావతి, భాగ్య లక్ష్మి, ఉమాదేవి, జయశ్రీ, జ్యోతి, బి సరోజలను ఆత్మీయంగా సన్మానించారు. అలాగే సిబ్బంది సాయిలు, యాదగిరి లను సన్మానించారు. అనంతరం ఒకచోట చేరిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు జీవితంలో నేర్చుకున్న విలువలను కాపాడుతూ ముందుకు సాగాలని చిన్ననాడు చేసిన అల్లరి, మరోసారి కేరింతలతో మారుమ్రోగించారు. కుటుంబ సభ్యులు ప్రస్తుత జీవన శైలిని వివరాలు అనుభూతులను పంచుకున్నారు వివిధ చోట్ల ఉన్న ఈ రోజు ఒక చోట కలవడం ఆనందంగా ఉందని పలువురు పేర్కొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు



రామగుండం (శుభోదయం న్యూస్) : స్థానిక ప్రధాన చౌరస్తా లో కోట రవి గౌడ్ గున్నాల శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ అరాచక పాలనలో వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారి పట్ల అధిక పనులు కఠినంగా వ్యవహరిస్తూ ఆడవారిపై అఘైత్యాలు చేస్తూ ఉండడాన్ని సహించలేని సర్దార్ సర్వాయి పాపన్న తన ఇతర కులాలకు చెందిన మిత్రులతో వారిపై ఎదురు తిరుగుతూ అందరినీ సమీకరించి ఒక సైన్యాన్ని తయారు చేసుకొని మెల్లిమెల్లిగా కోటలను కొల్లగొడుతూ సైన్యానికి తరఫున ఇస్తూ చివరకు గోల్కొండ ఖిల్లా ను వశపరచుకున్న గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని వక్తలు కొనియాడారు ఇదే విధమైన స్ఫూర్తిని కొనసాగిస్తూ రాబోయే కాలంలో గౌడులు ఇతర కులాల వారిని కలుపుకొని రాజ్యాధికారం సాధించే దిశగా అడుగులు వేయాలని కోరడం జరిగింది పెద్ద ఎత్తున జోహార్ సర్దార్ సర్వాయి పాపన్న ఆశలను సాధిద్దాం సాధిద్దాం అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మెరుగు హనుమంతు గౌడ్ వంగ శ్రీనివాస్ గౌడ్ మంద రమేష్ గౌడ్ బాలసాని స్వామి గౌడ్ తోడేటి శంకర్ గౌడ్ బందే నాగభూషణం గౌడ్ మూల అశోక్ గౌడ్ మూడం సురేందర్ గౌడ్ గడ్డం రవి గౌడ్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్, నీడ రమేష్ గౌడ్, రంగు రాజయ్య గౌడ్ మద్ది శ్రీనివాస్ గౌడ్ చిన్న యాదగిరి గౌడ్ గోపగోని సతీష్ గౌడ్ గోపగోని నవీన్ గౌడ్ బండ రాము గౌడ్ వేరుకొండ ప్రవీణ్ గౌడ్, సిరిసెట్టి తిరుపతి గౌడ్ బుర్ర దేవేందర్ గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ భూసారపు సంతోష్ తిరుపతి గౌడ్ సంపత్ గౌడ్ పొన్నం అంజయ్య గౌడ్ ఇంకా అధిక సంఖ్యలో గౌడులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన రామగుండం శాసనసభ్యులు



రామగుండం (శుభోదయం న్యూస్) : గోదావరి ఆగస్టు 18 తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన సందర్భంగా ఆయన్ను కలిసి పూలబోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడంలో కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రామగుండం అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని ఆయన్ని కోరారు. ఆయన వెంట రామగుండం నగర పలక సంస్థ 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్, గడ్డం సతీష్ తదితరులు ఉన్నారు.

## డాక్టర్ మోమితపై అత్యాచారం హంతకులను కఠినంగా శిక్షించాలి




గోదావరి (శుభోదయం న్యూస్) : జూనియర్ డాక్టర్ మోమితపై అత్యాచారం మరియు హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలి. భారత కార్మిక సంఘాల సమాఖ్య పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్.ఐ ఎఫ్ టి యూ రాష్ట్ర కార్యదర్శి. ఎం. శ్రీనివాస్ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ.జిల్లా అధ్యక్షులు ఈసంపల్లి రాజేందర్ ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కే. తిరుమల ఆగస్టు 9వ తారీఖున పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని ఆర్జికర్ మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మోమితను తోటి డాక్టర్లు సభ్య సమాజం తలదించుకునే విధంగా అత్యంత హమానుషంగా అత్యాచారం చేసి గొంతు నలిమి హత్య చేయడం జరిగింది. ఈ హత్యకి కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఐ ఎఫ్ టి యూ ఆధ్వర్యంలోగోదావరి ఖని తిలక్ నగర్ సెంటర్లోని నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ 78 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ఎంతో ఉజ్వలన భవిష్యత్తు కలిగిన డాక్టర్లకు రక్షణ లేకుండా పోయిందని దేశంలోని ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో మహిళలపై అత్యాచారాలు మానభంగాలు దాడులు జరుగుతున్నాయని వీటిని అరికట్టడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని నిర్భయ లాంటి చట్టాలు తీసుకువచ్చినప్పటికీ దాడులు ఆగట్లేదని ఇలాంటి దాడులు పునరావతం కాకుండా ఉండాలంటే సంస్కృతిని భావజాలాన్ని రూపుమాపాలని అప్పుడు మాత్రమే మహిళలపై జరుగుతున్న దాడులను అరికడదామని అన్నారు ఇలాంటి దాడులకు పాల్పడినటువంటి వారిని భౌతికంగా ఎన్కౌంటర్ చేసినతమాత్రాన ఇటువంటి చర్యలు ఆగడం లేదని అన్నారు దేశవ్యాప్తంగా నువ్వెన్నెల జెండాని రెపరెపలాడించుకున్న మనం మహిళలకు రక్షణ కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలం చెందారని అని ప్రజల ప్రాణాలను కాపాడుతున్న డాక్టర్లకి రక్షణ లేకుండా పోయిందని మౌనిత మృతిపై సుప్రీంకోర్టు జడ్జి చేత న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి మల్లేష్, చింతల శేఖర్, సంబోజి ప్రసాద్, దేవయ్య, రాజు,రవి తదితరులు పాల్గొన్నారు.విప్లవ అభినందనలతో ఈదునూరి రామకృష్ణ

## బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ




రామగుండం (శుభోదయం న్యూస్) : అన్ని మతాల ప్రజలను గౌరవించాలి,బంగ్లాదేశ్ హిందువులపై జరుపుతున్న దాడులు ఖండించిన ముస్లిం సోదరులు బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ...గోదావరిఖని జామ మజీద్ సభ్యుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు...గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో... ర్యాలి నిర్వహించి... హిందు ప్రజలపై..జరుగుతున్న దాడులను ఖండించారు..ప్రజా స్వామ్య దేశంలో అన్ని వర్గాల ప్రజల కుల మతాలను గౌరవించాలని సూచించారు..తక్షణమే..హిందు మత బంధువులపై దాడులను నిలిపివేస్తూ...శాంతి నెలకోల్పే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు...ఒక మతాన్ని కించపరచడం..మరొక మతాన్ని దూషించమని ఈ మత గ్రంథం ప్రోత్సహించదని పేర్కొన్నారు...ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా...అన్ని మతాల ప్రజలకు శాంతి సందేశం ఇవ్వాలని డిమాండ్..చేశారు. ఇద్దరు మాటలు సనా ఫకృద్దిన్ .. ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు..డివిజన్ ప్రెసిడెంట్ రియాజ్.అబ్దుల్ సత్తార్ ,సర్వర్, అబ్దుల్, మైనారిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## పెద్ద పల్లి గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యం

### చనిపోయిన వ్యక్తికి నాలుగు రోజులకు పోస్ట్ మార్టం



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : ఎండపల్లి మండలం మారేడు పెల్లికి చెందిన వ్యక్తి పొట్టకూటి కోసం బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల లక్ష్మీ గణపతి క్వారీలో లేబర్ కూలిగా పనిచేస్తున్నాడు 17 సంవత్సరాల కుంద్రల్ కుమార్ అనే వ్యక్తి కి లక్ష్మీ గణపతి క్వారీలో జరిగిన



దుర్ఘటన లో ,కుంద్రాల్ కుమార్ అనే వ్యక్తి మరణించడం జరిగింది ఈరోజు పెద్దపెల్లి గవర్నమెంట్ హాస్పిటల్ లో 14 వ తారీఖున మరణించిన శవాన్ని ఈరోజు గవర్నమెంట్ హాస్పటల్లో పోస్టుమార్టం చేసి ఆ శవాన్ని వారి బంధువులకు అప్పగించడం జరిగింది కడుపునిండా దుఃఖం పెట్టుకొని ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్న ఆ కుటుంబానికి ఎలాంటి న్యాయం జరగలేదు కావున కరీంనగర్ ఉమ్మడి జిల్లా కి మరియు దీనికి సంబంధించిన ఆఫీసర్లు అందరూ కూడా ఆ లక్ష్మీ గణపతి ఇండస్ట్రియల్ క్వారీ ఏదైతే ఉన్నదో దానిని వెంటనే సీల్ చేసి బాధితులకు న్యాయం జరిపించగలరని దళిత బహుజన లేబర్ వెల్ఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బొంకురి కైలాసం డిమాండ్ చేశారు.

## ఓదెల మండలంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతి సందర్భంగా ఓదెల గీతా పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ హాజరై పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాల వేసి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ఓదెల గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు పశ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ మరియు గౌడ సంఘం నాయకులు మార్క సతీష్ గౌడ్ మాచర్ల కొమురయ్య గౌడ్ మార్క రవి కుమార్ అంబేత్కర్ సంఘం యూత్ అధ్యక్షులు తాళ్లపల్లి సునీల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్న పోరాటంలో తన వెంట బడుగు బలహీన వర్గాలకు చెందిన వారందరినీ సైనికులుగా మార్చుకున్న మహానుభావుడు....

### బీసీ నాయకులు ఉప్పాల మురళి గౌడ్



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) ఆగస్టు 18 : బాపట్ల జిల్లా ఈరోజు తెనాలి నియోజకవర్గం రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 374వ జయం%ం%తి వేడుకలు నిర్వహించిన జైగౌడ్ ఉద్యమం నాయకులు, బడుగు బలహీన వర్గాల నాయకులు గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గం రూరల్ మండలం కొలకలూరు గ్రామంలో కొలకలూరు ఎంపీటీసీ జై గౌడ్ ఉద్యమ నాయకుడు వీరమల్లు కార్తీక్ గౌడ్ దేవిక గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలు నిర్వహించారు. తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జైగౌడ్ ఉద్యమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కర్ణాటక ప్రాంతాల్లో 21 కోటలు కట్టి 30 సంవత్సరాలు పరిపాలన చేసి ఏడున్నర నెల్లు గోల్కొండకు చక్రవర్తిగా ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న మహారాజు చరిత్రను ఆంధ్రప్రదేశ్ ప్రజలు చదువుకునేలా పాఠ్యాంశంగా పెట్టాలని డిమాండ్ చేశాడు.ఒక సాధారణ కల్లు గీసే వ్యక్తీ పోరాడి రాచరికం ఎవడి అబ్బ సొత్తు కాదని నిరూపించినటువంటి వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అనీ చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్ కొనియాడారు. పాపన్న పోరాటంలో తన వెంట బడుగు బలహీన వర్గాలకు చెందిన వారందరినీ సైనికులుగా మార్చుకొని చాకలి సర్వన్న, మంగళి మాసన్న, దూదేకుల వీర్ సాహెబ్, కొత్వాల్ మీర్ సాహెబ్, ఎరుకల చిత్తేలు, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్ళు లాంటి వెనుకబడిన వర్గాలందరిని వెంటేసుకొని మొగల్ పాలకు వ్యతిరేకంగా దొరలు జమీందారుల పాలకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసి సాధించినటువంటి ధీరుడి చరిత్ర ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందించాలని, గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పాపన్న మహారాజు చరిత్రను ఇంటర్మీడియట్లో ఉపవాచకంగా పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వర్ధంతిని అధికారికంగా ప్రకటించి పాపన్న చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని అమరావతిలో పాపన్న గౌడ్ పేరున ఒక విగ్రహం ఏర్పాటు చేసి బహుజనుల యొక్క ఆత్మ గౌరవాన్ని ప్రభుత్వం పరిరక్షించాలని చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్ తెలిపారుఈ కార్యక్రమంలో జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర అధికార ప్రతినిధి బడుగు బలహీన వర్గాల నాయకులు ఉప్పాల మురళి గౌడ్, గుంటూరు జిల్లా గౌరవ అధ్యక్షులు అద్దంకి వేణుగోపాల్ గౌడ్, కొల్లిపర మండలం వైస్ ఎంపీపీ అద్దంకి బోసుబాబు గౌడ్ లంకోతు శివా గౌడ్, కొలకలూరు గ్రామ గౌడ పెద్దలు యువత బహుజనులు తదితరులు పాల్గొన్నారు...

## వీఆర్వోలకు సముచిత స్థానం కల్పించాలి

### -తాసిల్దారులను డిడిఓ లగా నియమించాలి

### -వీఆర్వోల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



**రాజమహేంద్రవరం (శుభోదయం న్యూస్) : గ్రేడ్-1, గ్రేడ్-2 గ్రామ రెవిన్యూ అధికారులకు తాసిల్దార్లను డీడీవోగా నియమించి,బదిలీల విషయంలో పారదర్శకతతో వ్యవహరించాలని జిల్లా వీఆర్వోల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు కూచిమంచి సూర్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సొంగా రాజు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పిడింగొయ్యి సచివాలయం 4లో ఏర్పాటుచేసిన అధ్యక్ష కార్యదర్శులు సమావేశములో వారు మాట్లాడారు. గ్రామ సచివాలయ వ్యవస్థ పునర్మిర్మాణంలో వీఆర్వోలకు సముచిత స్థానం కల్పించాలని, వీఆర్వోలు తమ ఎటెండెన్స్ ఒక్క ఏపీ.ఎఫ్.ఆర్.ఎస్ నందే నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు. వీఆర్వోలకె రేవెన్యూ విధులు కాకుండా ఇతర శాఖల పనులు అప్పగించరాదనే ప్రభుత్వ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేసే విధంగా ఉన్నతాధికారులను కోరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నంబర్ మంగ అప్పల నాయుడు, జిల్లా ట్రెజరర్ ర్యాలీ నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మహ్మద్ రాజా, జిల్లా ఉపాధ్యక్షులు కె. రామారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం. ప్రకాష్, కొవ్వూరు డివిజన్ సెక్రెటరీ ఎం మధు, రాజమహేంద్రవరం డివిజన్ ప్రెసిడెంట్ ఏ. శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఆదినారాయణ, జిల్లా నలుమూలల నుండి వచ్చిన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.**

## మెడికో హత్యాచార కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీం



**న్యూఢిల్లీ,:** కోల్‌కతాలో జూనియర్ డాక్టర్ పై జరిగిన హత్యాచార ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం ఆగస్టు 20వ తేదీన ఈ కేసును విచారించనుంది. ఈనెల 9న కోల్‌కతాలోని ఆర్జీ కార్ ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం ఆపై హత్య జరిగిన విషయం తెలిసిందే. ప్రాణాలు కాపాడే వైద్యురాలిపై ఇలాంటి అఘాయిత్యం జరగడం, అది కూడా ఆస్పత్రిలో జరగడంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించడం ప్రాధాన్యం సంతరించుకుంది. కోల్‌కతాలోని ఆర్జీ కర్ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటన కేసును సుమోటోగా స్వీకరించాలని కోరుతూ ఇద్దరు న్యాయవాదులు భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. ఈ క్రమంలోనే కేసు విచారణ చేపట్టనున్నట్లు సుప్రీం వెబ్‌సైట్‌లో పేర్కొంది. మరోవైపు ఈ కేసును కలకత్తా హైకోర్టు ఇప్పటికే సీబీఐకి బదిలీ చేశారు. దీంతో రంగంలోకి దిగిన సీబీఐ అధికారులు.. విచారణను వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే ప్రధాన నిందితుడికి మానసిక సామర్థ్య పరీక్షలు నిర్వహించనున్నారు.

## అలాంటి బీఆర్ఎస్‌నే బీజేపీలో విలీనమా

## కాంగ్రెస్‌పై బండి సంజయ్ ఫైర్



**హైదరాబాద్, :** బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కేంద్రమంత్రి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్. గులాబీ పార్టీ గంగలో కలిసిన పార్టీ అని దుయ్యబట్టారు. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసుకున్నా, ఏం ఉపయోగం లేదని తెలిపారు. అవినీతి, కుటుంబ పార్టీలకు బీజేపీ దూరంగా ఉంటుందన్నారు. కేసీఆర్, కేటీఆర్‌ను ప్రజలు చీదరించుకుంటున్నారని బండి సంజయ్ విమర్శించారు. కేసీఆర్ ప్రస్థానం కాంగ్రెస్‌తోనే మొదలైందని, బీఆర్ఎస్ త్వరలోనే కాంగ్రెస్‌లో విలీనం కాబోతుందన్నారు. అందుకే కొంతమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని చెప్పుకొచ్చారు. వారి విలీనంపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకే.. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీకి ఎవరి మద్దతు అవసరం లేదని, ప్రజల మద్దతు ఉంటే చాలని బండి సంజయ్ తెలిపారు. 6 గ్యారెంటీలను పక్కదోవ పట్టించడానికే విలీన ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. రుణమాఫీపై రైతులు ఆందోళనలో ఉన్నారని, రైతులకు బ్యాంకుల నుంచి ఎన్‌వోసీలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన బీజేపీ పోరాడుతుందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇది ఇలావుండగా, హైదరాబాద్ నగరంలోని సుల్తాన్ బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ది యంగ్ మెన్స్ ఇంప్రూమ్‌టంట్ సొసైటీ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే రాజా సింగ్ తో కలిసి బండి సంజయ్ ప్రారంభించారు. 150 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఈ సంస్థ.. అనేక మంది మహనీయుల మార్గదర్శకంలో కొనసాగడం అభినందనీయమన్నారు బండి సంజయ్. శ్యామ్ జీ నేతృత్వంలో ఈ భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. లక్ష్యం లేకుండా ఏ సంస్థ ముందుకు సాగదని, ఈ సంస్థకు ఒక లక్ష్యం ఉందన్నారు.

## ఆ రోజున తిరుమల శ్రీవారిని దర్శించుకుంటే ఎంతో పుణ్యం



**అమరావతి,:** ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల తాకిడి కొనసాగుతోంది. సెలవురోజు కావడం వల్ల శనివారం నాడు భారీ సంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకున్నారు. నేడు కూడా రద్దీ నెలకొంది. శుక్రవారం నాడు భక్తుల సంఖ్య కొంతమేర తగ్గినప్పటికీ.. మళ్లీ పుంజుకొంది. శనివారం 77,807 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 38,340 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 4.02 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్టుమెంట్లూ నిండిపోయాయి. భక్తులతో కిటకిటలాడాయి. ఏటీజీహెచ్ సర్కిల్ వరకు క్యూ లైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వ దర్శనానికి 18 నుంచి 24 గంటల సమయం పట్టింది. క్యూ లైన్లు, కంపార్లమెంట్లల్లో ఉన్న భక్తులకు శ్రీవారి సేవకులు అల్పాహారం, మంచినీళ్లు, పాలు పంపిణీ చేశారు. శ్రావణ మాసంలో విశేష పూజలను దృష్టిలో ఉంచుకుని భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం శ్రావణ పౌర్ణమి వేడుకలను వైభవంగా నిర్వహించడానికి టీటీడీ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా పౌర్ణమి గరుడసేవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా తిరుమలలో గరుడసేవ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. రాత్రి 7 నుంచి 9 గంటల మధ్య సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు సువర్ణకాంతులీనుతున్న గరుడునిపై తిరుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు.

## హైదరాబాద్ మెట్రో కొత్త రూట్ ఫిక్స్..!!



**హైదరాబాద్, :** హైదరాబాద్ మెట్రో విస్తరణకు రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి రేవంత్ మెట్రో విస్తరణ పైన అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ సిటీ నుంచి ఫోర్త్ సిటికి రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త సిటీకి రహదారి, మెట్రో రైలు మార్గాలను నిర్మించాలని అధికారులకు సూచించారు. ఆ విధంగా నగరంలో కొత్త మెట్రో రూటుకు శ్రీకారం చుట్టారు. దీనికి సంబంధించి పూర్తి స్థాయి డీపీఆర్ సిద్దం చేయాలని నిర్దేశించారు. రంగారెడ్డి జిల్లాలోని బెగరికంచ ప్రాంతాన్ని.. ఫ్యూచర్ సిటిగా అభివృద్ధి చేయాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. బెగరికంచ సిటీకి విదేశాల నుంచి రూ. వేల కోట్ల ఇన్వెస్ట్ మంట్లు తీసుకు వచ్చి ఆరోగ్యం, క్రీడ, ఇతర కంపెనీ హబ్ గా మారుస్తానని ఆయన స్పష్టం చేశారు. నాలుగేళ్లలో దీన్ని పూర్తి చేస్తామని తెలిపారు. ఈ క్రమంలో ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. నూతన నగరానికి మెట్రో రూట్ కూడా రానుంది. ఈ మొత్తం ప్లానింగ్ పైన ముఖ్యమంత్రి స్థాయిలో కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. నగరంలో కొత్త మెట్రో రూటుకు శ్రీకారం చుట్టారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఫ్యూచర్ సిటీకి రూట్ మ్యాప్ ను అధికారులు సీఎం ముందుకు ప్రతిపాదించారు. ముఖ్యమంత్రి సైతం కొన్ని సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఆర్ఆర్ఆర్ వరకు ఈ మెట్రో మార్గాన్ని అనుసంధానం ఉండేలా ప్రణాళికలు సిద్దం చేసే క్రమంలో చర్చలు జరిగాయి. ప్రస్తుతం ప్రతిపాదనల దశలో ఉన్న ఈ చర్చల పైన ఉన్నత స్థాయి సమీక్ష లో పూర్తి స్థాయి ప్రణాళికలుగా రూపొందించే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ మెట్రో విస్తరణ అంశంలో ప్రణాళికా బద్దంగా ముందుకు వెళ్తున్నారు. ఈ నెలాఖరులో దీనికి సంబంధించి ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# క్రీడల్లో మనమెందుకు వెనుకబడ్డాం



అనేక చిన్న చిన్న దేశాలు ఒలింపిక్స్‌లో పత కాలు ఎగరేసుకుపోతుంటే, మనదేశం అరకొర మెడల్స్‌తోనే సంతృప్తి పడుతోంది. ఒలింపిక్స్‌లో పతకాలు కొల్లగొడుతున్న అనేక దేశాలు మనతో పోలిస్తే పేద దేశాలే.. ఆదాయ పరంగానే కాదు, మానవ వనరులలోనూ మనతో పోటీకి రాని దేశాలే. అయితేనేం, పతకాలు గెలుస్తున్నాయి. అక్కడి ప్రభుత్వాలు క్రీడల కోసం పెడుతున్న ఖర్చు మనతో పోలిస్తే బాగా ఎక్కువ. మనదేశం క్రీడల కోసం వార్షిక బడ్జెట్‌లో చేస్తున్న కేటాయింపులు తక్కువే. అరకొర కేటాయింపులతోనే పాలకులు కాలం గడుపుతున్నారు. దేశంలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతను గుర్తించి, వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత నిస్సందేహంగా ప్రభుత్వాలదే. అవసరమైతే ఆయా క్రీడా విభాగాల్లో అత్యుత్తమమైన కోచ్‌లను విదేశాల నుంచి రప్పించుకోవాలి. మన క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇప్పించాలి. అప్పుడే ఒలింపిక్స్ లో రెండంకెల పతకాలకు మనం చేరుకోగలం.

### చిన్న, పేద దేశాలు సాధిస్తున్నా..

దురదృష్టవశాత్తూ మనదేశంలో క్రీడలు ఇప్పటికీ ఒక లాభదాయకమైన కెరీర్ కాలేకపోయింది. చదువులో వెనుకబడిన వారు మాత్రమే ఆటలపై ఆసక్తి చూపుతారన్న అభిప్రాయం సమాజంలో బలంగా నాటుకుంది. ఈ అభిప్రాయంతో ఎంతమంది ఏకీభవిస్తారన్న అంశాన్ని పక్కన పెడితే, క్రీడల్లో భారత్ బాగా వెనుకబడి ఉందన్న విషయం వాస్తవం. ఒలింపిక్స్ పోటీలే దీనికి ఉదాహరణ. ఒలింపిక్స్ చరిత్రలో భారతదేశం మొత్తం 41 పతకాలను మాత్రమే గెలుచుకుంది. మిగతా దేశాలతో పోలిస్తే ప్రతి ఒలింపిక్స్‌లోనూ మనదేశం పతకాల వేటలో వెనుకబడే ఉంటోంది. మనకంటే విస్తీర్ణంలోనూ, మానవ వనరులలోనూ వెనుకబడ్డ అనేక చిన్న చిన్న దేశాలు ఒలింపిక్స్‌లో పతకాలు ఎగరేసుకుపోతుంటే, మనదేశం మాత్రం అరకొర మెడల్స్‌తోనే సంతృప్తి పడుతోంది. ఈ పరిస్థితికి అనేక కారణాలున్నాయి.. దేశంలోని చాలా మంది నాణ్యమైన విద్యను పొందుతున్న మొదటి తరం ఇది. దీంతో క్రీడలపట్ల తల్లితండ్రుల వైఖరి మారింది.

### పిల్లలలో ఆసక్తి ఉన్నా..

పిల్లలు తమలా కష్టాలు పడకూడదని తల్లిదండ్రులు నిర్ణయించుకున్నారు. ఆటలతో సమయం వృథా తప్ప ప్రయోజనం ఏమీ ఉండదన్న ఒక స్థిరమైన నిర్ణయానికి తల్లిదండ్రులు వచ్చేశారు. తమ పిల్లలు పెద్దయ్యాక డాక్టరో, ఇంజనీరో కావాలని తల్లిదండ్రులు కలలు కంటున్నారు. అంతేకాదు, తమ కలలు సాకారం చేయాలంటూ చిన్నప్పటి నుంచే పిల్లలపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ నేపథ్యంలో పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి ఉన్నా, తల్లిదండ్రుల ప్రోత్సాహం కరువవుతోంది. దీంతో క్రీడలను కెరీర్‌గా ఎంచుకునే వైపు చిన్నారులు పెద్దగా కృషి చేయలేకపోతున్నారు. దేశంలో సగం జనాభా పేదరికంలో ఉన్న పుడు, రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాల నుంచి వచ్చిన చిన్నారులు క్రీడలను కెరీర్‌గా మలచుకుంటారని ఆశించ డం కూడా దురాశే అవుతుంది. కొంత మంది చిన్నారులకు క్రీడల పట్ల ఆసక్తి ఉన్నా, వారు ఆడుకోవడానికి సరైన ప్రాంగణాలు దొరకడం లేదు. క్రీడా ప్రాంగణాలకు అనువైన స్థలాలే కాదు, అసలు ఎకరం స్థలం కూడా దొరకని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ప్లే గ్రౌండ్‌లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నా ఎక్కడా ఎకరం భూమి కూడా దొరకని దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఇప్పటితరం చిన్నారులు ప్లే గ్రౌండ్‌లు లేని పాఠశాలల్లోనే చదువులు పూర్తి చేస్తున్నారు.

### సోషలిస్టు దేశాల ప్రణాళికలు..

క్రీడాకారులకు అనేక ప్రభుత్వరంగ సంస్థల్లో రిజర్వేషన్లున్నాయి. అయితే క్రీడాకారుల కోటాను సరిగా అమలు చేయడం లేదన్న ఆరోపణలు వస్తు న్నాయి. క్రీడల కోసం వార్షిక బడ్జెట్‌లో చేస్తున్న కేటాయింపులు కూడా తక్కువే. అరకొర కేటాయింపులతోనే పాలకులు కాలం గడుపుతున్నారు. మనదేశంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా లాంటి జాతీయ స్థాయి సంస్థలున్నా.. క్రీడాభివృద్ధి కోసం చేస్తున్న కృషి నామమాత్రమే అనే విమర్శలు వస్తున్నాయి. క్రీడల అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన సంస్థలు రాజకీయాల్లో మునిగి తేలుతున్నాయన్న ఆరోపణలు సైతం ఉన్నాయి. అయితే క్రీడలకు సంబంధించి అనేక సోషలిస్టు దేశాల్లో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. అయా దేశాల్లో స్టేట్ యూత్ డిపార్ట్‌మెంట్ల ద్వారా ఆణిముత్యాల్లాంటి క్రీడాకారులను సోషలిస్టు దేశాలు తయారు చేసుకుంటున్నాయి. ఒలింపిక్స్‌లో మెడల్స్ కొల్లగొడుతున్నాయి.

### ప్రోత్సాహం కరువై..

మనదేశంలో క్రీడల అభివృద్ధికి సంబంధించి పక్కా ప్రణాళిక అంటూ లేదు. క్రీడాకారులకు మౌలిక వసతులు కూడా కరువే. క్రీడాభివృద్ధి కోసం అంకితమై కృషి చేసే కోచ్‌లు, ఫిజికల్ ఇన్‌స్ట్రక్టర్లకు మనదేశంలో తీవ్ర కొరత ఉంది. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే సత్తా ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులను ముందుగా గుర్తించాలి. ఆ తరువాత వారిని ప్రోత్సహించేలా పాలకులు చర్యలు చేపట్టాలి. అయితే మనం ఇక్కడో చేదు వాస్తవాన్ని అంగీకరించి తీరాలి. క్రికెట్‌కు క్రీడా సంఘాలు, పౌర సమాజం ఇచ్చినంత ప్రాధాన్యం ఇతర క్రీడలకు ఇవ్వడం లేదన్న విమర్శలున్నాయి. ఈ విషయంలో ఆయా సంఘాల తీరు మారాలంటున్నారు క్రీడాభిమానులు. చైనా సహా అనేక దేశాలు తమ అథ్లెట్ల శిక్షణా పద్ధతులను మెరుగుపరచడానికి సాంకేతికతను కూడా బాగా ఉపయోగించుకుంటున్నాయి. ఈ విషయంలో భారత్ ఇంకా వెనుకబడే ఉందని చెప్పుకోవాలి. భారత్‌లో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవ లేదు. వీరికి తగిన ప్రోత్సాహం దొరకడం లేదన్న వాదన బలంగా వినిపిస్తోంది. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతను గుర్తించి, వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత నిస్సందేహంగా ప్రభుత్వాలదే. అవసరమైతే ఆయా క్రీడా విభాగాల్లో అత్యుత్తమమైన కోచ్‌లను విదేశాల నుంచి రప్పించుకోవాలి. మన క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇప్పించాలి. సరైన ప్రోత్సాహం లభిస్తే మారుమూల పల్లె ప్రాంతాల నుంచి ఒక ధ్యాన్‌చంద్, ఒక మిల్కా సింగ్ లాంటి క్రీడాకారులు, అథ్లెట్లు తయారవుతారు.

# ఆత్మీయ అనుబంధానికి ప్రతీక..



రాఖీ పౌర్ణమి రోజున సోదరి కట్టే రక్షలో అసాధారణ శక్తి ఉందని ప్రజల ప్రగాఢ విశ్వాసం. అందుకే దీనిని రక్తసంబంధీకులే కాకుండా ఆత్మీయుల అనుబంధానికి పరస్పర సహకారానికి చిహ్నంగా కూడా ఈ పండుగను జరుపుకుంటారు. ఈ రోజున అక్కా చెల్లెళ్లు తమ అన్న తమ్ముళ్లు మహోన్నత శిఖరాలకు ఎదగాలని సుఖ సంతోషాలతో ఉండాలని దీవిస్తూ రక్ష కడతారు. సాంప్రదాయం ప్రకారం ఆడపడుచులు ఉదయాన్నే లేచి ఇంటిని శుభ్రపరచుకొని కొత్త బట్టలు కట్టుకొని రాఖీలను పూజించి పుట్టింటికి వెళ్లి మధ్యాహ్న సమయంలో రాఖీలు కట్టాలని గర్గుడు అనే మహర్షి ఉద్బోధించాడు.

### పురాణ కథలు..

శ్రీకృష్ణుని మేనత్త కొడుకు శిశుపాలుడు వంద తప్పులు చేసిన తర్వాత శ్రీకృష్ణుడు పట్టరాని కోపంతో తన విష్ణు చక్రాన్ని శిశుపాలునిపై ప్రయోగించి తలను నరికి వేస్తాడు. ఆ సమయంలో శ్రీకృష్ణుని వేలికి గాయమవుతుంది. పరివారమంతా అటు ఇటు వెతుకుతుండగా అప్పుడు ద్రౌపది తన పట్టు చీరను చింపి శ్రీకృష్ణుని వేలికి రక్ష కడుతుంది. నాకు రక్ష కట్టావు కాబట్టి నీకు కష్టం వస్తే నిన్ను నేను కాపాడుతానని మాట ఇచ్చాడు. అందుకే ద్రౌపది వస్త్రాపహరణ సమయంలో ద్రౌపదికి రక్షణగా నిలిచాడు శ్రీకృష్ణుడు. ఈ సంఘటనే రక్షాబంధన్ పండుగకు ఆధారమైంది. ఇదే కాక దేవదానవ యుద్ధంలో భయపడి అమరావతిలో తలదాచుకున్నాడు ఇంద్రుడు. ఇంద్రుని భార్య శచీదేవి శివపార్వతులను, లక్ష్మీనారాయణులను పూజించి ఆ రక్ష తెచ్చి ఇంద్రుని చేతికి కట్టింది. ఇంద్రుడు యుద్ధంలో గెలిచి త్రిలోకాధిపత్యాన్ని పొందాడు. అప్పటినుండి అందరికీ రక్ష పైన ఇంకా ఎక్కువ నమ్మకం ఏర్పడింది. గ్రీకు రాజు అలెగ్జాండర్ పురుషోత్తమునిపై దండెత్తగా తన ధైర్య సాహసాలను గుర్తించిన అలెగ్జాండర్ భార్య రుక్సానా తన భర్త క్షేమం కోరి పురుషోత్తముని శరణు వేడి రాఖీ కడుతుంది. రుక్సానాను సోదరిగా భావించిన పురుషోత్తముడు అలెగ్జాండర్ ఓడిపోయినా అతన్ని చంపకుండా వదిలేశాడు.

### అందరి మధ్య సఖ్యత ఏర్పడటానికి..

పూర్వకాలంలో వివిధ రకాల యుద్ధాలు ఎక్కువగా జరుగుతుండేవి అందుకే స్త్రీలు వీరులైన యోధులను గుర్తించి వారికి రక్ష కట్టి వారు చూపే సోదర భావంతో రక్షణ పొందేవారు. శ్రీరామునికి శాంత, శ్రీకృష్ణునికి సుభద్ర, దైవిక చెల్లెలు ద్రౌపతి, ఇలా పురాణాల్లో మనకు కనిపిస్తారు. శివపార్వతులు, రాధాకృష్ణులు, లక్ష్మీనారాయణలు భార్యాభర్తల ప్రేమకు ప్రేయసి ప్రియుల బంధానికి ఎంత విలువనిచ్చారో మన ఋషులు అంతే గొప్పతనాన్ని అన్నాచెల్లెళ్ల అనుబంధానికి కూడా ఆపాదించారు. అన్నాచెల్లెళ్ల అపురూప బంధానికి ప్రత్యేకంగా నిలిచిన రక్షాబంధన్‌ను దేశవ్యాప్తంగా ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఏమైనా పొరపొచ్చాలు ఉన్నట్లయితే ఈ పండగ ద్వారా అన్ని తేటతెల్లమైపోతాయి. అందరి మధ్య సఖ్యత ఏర్పడడానికి ఐక్యతకు మంచి వారధి ఈ రక్షాబంధన్.

# స్థూపం చేసిన హృదయావిష్కరణ



తెలంగాణలో చారిత్రక నిర్మాణమై నిలిచి, పేల్చివేయబడి శిథిలమైన స్థూపం వద్ద ప్రజాయుద్ధ నౌక గద్దర్ సంస్మరణ సభ ఇటీవల పాత కరీంనగర్ ప్రస్తుత సిద్దిపేట జిల్లాలో ఉన్న హుస్నాబాద్‌లో జరిగింది. మూడు దశాబ్దాల క్రితం విప్లవకారుల స్మృతిలో నిర్మించిన స్థూప ఆవిష్కరణలో పాల్గొన్న గద్దర్‌ను అక్కడే స్మరించుకోవడం సబబని భావించిన నిర్వహణ కమిటీ చొరవ చేసి సభను శిథిలమైన స్థూపం వద్ద ఘనంగా జరిపింది. ఇందుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కంపచెట్లతో పడావు పడిన ప్రాంతాన్ని దశాబ్దాల కాలం తర్వాత శుభ్రం చేసి మరీ సభ నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమరుల త్యాగాలు ఎప్పుడు గుబాళిస్తూనే ఉంటాయి. త్యాగాల నిలువెత్తు సాక్షాలుగా స్థూపాల రూపంలో ప్రేరణ ఇస్తూనే ఉంటాయి. పోరాట, ఉద్యమ స్ఫూర్తిని ప్రజలలో, పల్లెలలో సజీవంగా చాటుతూనే ఉంటాయి. వారి త్యాగాల పోరాట స్ఫూర్తిని గుండెలలో నింపుతూనే ఉంటాయి. చెరిపివేయలేని చరిత్రకు సాక్ష్యాలుగా ప్రేరణ కలిగిస్తుంటాయి. అలాంటి వాటిలో అత్యంత ఖ్యాతి పొందినది హుస్నాబాద్ అమరుల స్థూపం. చైనాలోని తీయనాన్మెన్ స్క్వేర్‌లో నిర్మించిన స్థూపం తర్వాత ఆసియా ఖండంలో నిర్మించిన అతి పెద్ద రెండవ స్థూపం హుస్నాబాద్‌లో నిర్మించిన విప్లవ అమరుల స్థూపం. 1989 నుండి ఏడాది పాటు పీపుల్స్ వార్ పార్టీ సానుభూతిపరులు, మిలిటెంట్లు రైతు కూలీలు పైసా పైసా పోగేసి నిర్మించిన స్థూపం ఇది. ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండవ స్థూపంగా 88 అడుగుల ఎత్తులో అత్యంత ప్రతిష్టాత్మకంగా వేలాది మంది శ్రమదానంతో, ప్రేమగా నిర్మించుకున్న స్థూపం.

### కూలిన స్థూపం వద్ద భావోద్వేగాలు..

స్థూప నిర్మాణం జరిగి నేటికి 33 ఏళ్లు. కొద్ది కాలంలోనే గ్రీన్ టైగర్స్ పేరుతో స్థూపాన్ని డైనమెట్లతో పేల్చివేశారు. ఆ శిథిలాలు మాత్రం పోరాట వీరుల త్యాగాలను గుర్తు చేస్తూనే ఉంటాయి. నాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి పీపుల్స్ వార్ పార్టీకి కాస్త స్వేచ్ఛా కాలం ప్రకటించడంతో, కరీంనగర్ పీపుల్స్ వార్ పార్టీ జిల్లా కార్యదర్శి సందె రాజమౌళి పర్యవేక్షణలో హుస్నాబాద్ స్థూప నిర్మాణం జరిగింది. అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టి, పలు చర్చలకు వీలు కల్పించిన ఈ స్థూపాన్ని అమరుడు పులి రాములు తండ్రి పులి మల్లయ్య ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజా గాయకుడు గద్దర్, విప్లవ కవి వరవరరావు, పౌర హక్కుల నేత బాలగోపాల్ వంటి ప్రముఖులు, జననాట్యమండలి నుంచి సంజీవ్, దప్పు రమేష్, దివాకర్, వంగపండు, రాజనర్సింహ లాంటి కళాకారులు ఎందరో ఉద్యమకారులు, అమరుల బంధుమిత్రులు, ప్రముఖులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఆ స్మరణ అజరామరంగా కదలాడుతూనే ఉన్నది. కూలిన శిథిలాల మధ్యకు వెళ్లిన అమరుల, బంధుమిత్రుల, కుటుంబ సభ్యులను పోగొట్టుకున్న ప్రజల భావోద్వేగంతో కూడిన ఆందోళన వారి ముఖాల్లో ప్రస్ఫుటంగా ఇప్పటికీ కనిపిస్తూనే ఉంది.

### స్థూపం వద్దే సంస్మరణ సభ

ఆగస్టు ఆరో తారీఖున గద్దర్ సంస్మరణ సభ ఈ స్థూపం వద్దనే జరపడం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. గద్దర్ వర్ధంతి సభ నిర్వాహణకు అధ్యక్షులుగా కవ్వ లక్ష్మారెడ్డి, కన్వీనర్‌గా మేకల వీరన్న యాదవ్‌లతో కమిటీ ఏర్పడి హుస్నాబాద్ స్థూపం వద్ద పెరిగిన కంపచెట్లను తొలగించి, సమాంతరంగా చదును చేసి, పూర్తిగా శుభ్రం చేసి అక్కడే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మట్టిలో కూరుకుపోయిన క్వింటాళ్ల బరువున్న సుత్తి కొడవలి కి ఎర్ర రంగు వేసి నిలబెట్టారు. అనేక ఆటంకాలు, తొలగని భయాందోళన మధ్య సభా వేదిక ఏర్పాటు చేసి గద్దర్ సంస్మరణ సభను, అమరుల సంస్మరణ సభలా నిర్వహించారు. అమరుల స్థూప శిథిలాల దగ్గర నిర్వహించిన ఈ సభకు అమరుల కుటుంబ సభ్యులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ జ్ఞాపకాలను తలపోసుకున్నారు. కూల్చిన స్థూపాన్ని తిరిగి నిర్మించాలని సభకు వచ్చిన ప్రజలు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రాలు అందజేశారు. దశాబ్దాల కాలం పాటు, కంపచెట్ల మధ్య కనిపించకుండా ఉండిపోయిన స్మారక స్థూపం జ్ఞాపకాలు, రూపాన్ని ప్రజలు చూసి ఉద్విగ్నతకు లోనయ్యారు. జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఫోటోలు దిగారు. సెల్ఫీలు తీసుకున్నారు. త్యాగ మూర్తులను మదిలో తలచుకుని కంటతడి పెట్టుకున్నారు. అయినా, వారి ముఖాల్లో ఏదో తెలియని ఆనందం తొణికిసలాడింది. కమ్యూనిస్టు పార్టీలు, విప్లవ పార్టీలు తమ ఉద్యమాల్లో, పోరాటాలలో అమరుల స్మృత్యర్థం స్థూపాలు నిర్మించడం ఆనవాయితీ. ప్రజల హక్కుల కోసం, వనరుల రక్షణ కోసం, స్వేచ్ఛ స్వతంత్రాల కోసం, దోపిడీ పీడనలకు వ్యతిరేక పోరాటంలో అసువులు బాసిన వారి గుర్తులే స్థూపాలు.

### అమరుల స్వప్నాలు.. చెరగని సత్యాలు

తెలంగాణ సాయుధ పోరాట కాలంలో తెలంగాణలో నిర్మించిన స్థూపాలు గ్రామగ్రామాన దర్శనమిస్తూనే ఉంటాయి. నక్సల్‌బరి ఉద్యమం ఒరవడిలో పీపుల్స్ వార్ (మావోయిస్టు పార్టీ), జనశక్తి పార్టీలు వారు పని చేసిన ప్రాంతాలలో వేలాది స్థూపాలు నిర్మించడం చూస్తూనే ఉన్నాం. ఇది కేవలం తెలంగాణకే పరిమితం కాదు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీలు స్థూపనిర్మాణ సాంప్రదాయాన్ని పాటిస్తూనే ఉన్నాయి. ఇది తెలంగాణకే పరిమితం కాకుండా దేశంలోని పలు ప్రాంతాల్లో మావోయిస్టులు, ఆదివాసీలు వేలాది స్థూపాలు నిర్మిస్తూనే వచ్చారు. అమరుల త్యాగాల గుర్తులను చెరిపేయడం కోసమే పాలకులు వాటిని కూల్చివేయడం కూడా జరుగుతూనే ఉంది. కాకపోతే పీడిత ప్రజలతో పెనవేసుకుపోయిన వారి బాంధవ్యాలు మాత్రం జనం గుండెల్లో స్ఫూర్తిని రగిలిస్తూనే ఉన్నాయి. చెరిపేస్తే చెరగని సత్యాలుగా అమరుల స్వప్నాలు మేలుకొలుపుతూనే ఉంటాయి. ప్రజలే చరిత్ర నిర్మాతలని రుజువు చేస్తున్నాయి.